



# తొలివార్త

తెలుగు దిన పత్రిక

RNI : TGTEL/25/A0357

ప్రజా గళం మా కలం.....

www.tolivaartha.com

www.epaper.tolivaartha.com



రిపోర్టర్లు కావలెను...

తొలివార్త తెలుగు దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్చార్జిలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. అనుభవం కలవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించవలసిన నెంబరు : 90108 80040



ప్రచురణ : రంగారెడ్డి | ఎడిటర్ : లింగాల నరేందర్ గౌడ్ | సంపుటి : 01 | సంచిక : 184 | వెల : 4 | పేజీలు : 08 | శనివారం 06 - 12 - 2025


### తెలంగాణ కోసం ఎవరినైనా కలుస్తా

# అవసరమైతే ఢిల్లీతో కొట్లాడతా

- తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి
- ప్రజాపాలన - ప్రజా విజయోత్సవాల్లో భాగంగా వరంగల్ జిల్లా నర్సంపేటలో సీఎం రేవంత్ పర్యటన
- రూ.532 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- ప్రజాపాలన, ప్రజా విజయోత్సవాల బహిరంగ సభలో రేవంత్ రెడ్డి ప్రసంగం
- కాకతీయ విశ్వవిద్యాలయం పోరాటాలు ఎప్పుడూ స్ఫూర్తినిస్తాయని తెలిపారు
- వరంగల్ ఎయిర్‌పోర్ట్ కోసం గత సీఎం కేసీఆర్ ఏనాడూ ప్రయత్నించలేదన్నారు
- పదేళ్లు రాష్ట్రాన్ని పాలించి కొత్తగా ఒక్క విమానాశ్రయాన్ని కూడా సాధించలేదని ఆయన విమర్శలు గుప్పించారు



**తొలివార్త, హైదరాబాద్,డిసెంబర్ 05 :** తెలంగాణ వస్తే తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ప్రజలు ఆశించారని, కుర్చీలో కూర్చున్న వారి ఆస్తులు పెరిగాయి కానీ, ప్రజల జీవితాలు మారలేదని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. వరంగల్ ఎయిర్‌పోర్ట్ కోసం గత సీఎం కేసీఆర్ ఏనాడూ ప్రయత్నించలేదని, పదేళ్లు రాష్ట్రాన్ని పాలించి కొత్తగా ఒక్క విమానాశ్రయాన్ని కూడా సాధించలేదని ఆయన విమర్శలు గుప్పించారు.ప్రజాపాలన - ప్రజా విజయోత్సవాల్లో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి వరంగల్ జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా రూ.532 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం నర్సంపేటలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్‌పై పలు విమర్శలు గుప్పించారు. వరంగల్ గడ్డకు చెందిన ఎందరో వీరులు తమ పరాక్రమాన్ని ప్రపంచానికి చూపారని రేవంత్ రెడ్డి కొనియాడారు. కాకతీయ విశ్వవిద్యాలయం పోరాటాలు ఎప్పుడూ - మిగతా 2 లో

# 'ఇంటి పోరు' ఇంతింత కాదయా

- పలు స్థానాల్లో కాంగ్రెస్ మద్దతుదారుల మధ్యే పోరు
- ఖమ్మం జిల్లాలో తొలి విడతలో 192 గ్రామపంచాయతీలకు 20 స్థానాలు ఏకగ్రీవం
- 172 స్థానాలకు 476 మంది పోటీ
- అధిక స్థానాల్లో ఇద్దరు ముగ్గురు సభ్యులతో బరిలో దిగుతున్న అధికార పార్టీ
- నామినేషన్ల చివరిరోజు కావడంతో కార్యాలయాల వద్ద రద్దీ




**తొలివార్త, హైదరాబాద్,డిసెంబర్ 05 :** రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల సందడి నెలకొంది. తొలి దశ ఎన్నికలు జరిగే ఏడు మండలాల్లోని గ్రామ పంచాయతీల్లో సర్పంచి, వార్డు సభ్యులు ప్రచారానికి శ్రీకారం చుట్టారు.కనీసం 90 స్థానాల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు గెలుపొందుతారని అధికార పార్టీ నాయకులు భావిస్తున్నారు. - మిగతా 2 లో

## ద్వైపాక్షిక సహకారంపై మోదీ-పుతిన్ సంయుక్త ప్రకటన

- భారత్, రష్యా మధ్య 2030 వరకు వాణిజ్య విస్తరణకు ఒప్పందం
- 2030 నాటికి 100 బిలియన్ డాలర్ల ద్వైపాక్షిక వాణిజ్యం లక్ష్యం
- భారత్‌కు నిరంతరాయంగా ఇంధన సరఫరా చేస్తామని పుతిన్ హామీ
- యూరియా, షిప్పింగ్, ఆహార భద్రత రంగాల్లో కీలక అవగాహన ఒప్పందాలు
- ఇండియా నేతృత్వంలోని ఇంటర్నేషనల్ బిగ్ క్యాట్ అలయన్స్‌లో చేరనున్న రష్యా



2 లో

## అన్ని కాలాలు మనకు అనుకూలంగా ఉండవు


- సర్పంచ్‌లతో కేసీఆర్
- కొన్ని సమయాల్లో కష్టాలు వస్తాయి... వాటికి వెరవకూడదన్న కేసీఆర్
- గజ్వేల్ పరిధిలోని ఎర్రవెల్లి, నర్సన్నపేట గ్రామాల సర్పంచ్‌లు ఏకగ్రీవం
- మర్యాదపూర్వకంగా కేసీఆర్‌ను కలిసిన సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు



**తొలివార్త, హైదరాబాద్,డిసెంబర్ 05 :** అన్ని కాలాలు మన కు అనుకూలంగా ఉండవని, కొన్ని సమయాల్లో కష్టాలు వస్తాయని,వాటికి వెరవకూడదని తెలంగాణ మాజీ - మిగతా 2 లో

### తిరుమల కొండపై

## డ్రోన్ కలకలం



2 లో

- పోలీసుల అదుపులో ఎన్నారై భక్తులు
- తిరుమల శిలాతోరణం వద్ద డ్రోన్ ఎగరేసిన జంట
- మూడంచెల భద్రతను దాటుకుని డ్రోన్ తెచ్చిన వైనం
- ఎన్నారైలని అదుపులోకి తీసుకున్న విజిలెన్స్
- ఆగమశాస్త్ర నిబంధనలకు విరుద్ధంగా ఘటన
- గతంలోనూ ఇలాంటి ఘటనలు

## గ్లోబల్ సమ్మిట్‌కు సీఎం చంద్రబాబును ఆహ్వానించిన తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి

- ఏపీ సీఎం చంద్రబాబుతో తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి భేటీ
- ఏపీ సీఎం చంద్రబాబుతో తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి భేటీ
- 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025'కు హాజరుకావాలని ఆహ్వానం
- డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లో సదస్సు నిర్వహణ
- దావోస్ సమ్మిట్ తరహాలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడి



**తొలివార్త, అమరావతి, డిసెంబర్ 05 :** తెలంగాణ రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఈ సాయంత్రం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025'కు హాజరుకావాల్సిందిగా చంద్రబాబును ఆయన ఆహ్వానించారు. శుక్రవారం అమరావతిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో ఈ సమావేశం జరిగింది.డిసెంబర్ 8,9 తేదీల్లో హైదరాబాద్ వేదికగా ఈ గ్లోబల్ సమ్మిట్‌ను నిర్వహించనున్నట్లు మంత్రి కోమటిరెడ్డి తెలిపారు. ఈ సదస్సును ప్రపంచ ప్రఖ్యాత దావోస్ సదస్సు తరహాలో నిర్వహిస్తున్నామని చంద్రబాబుకు వివరించారు. ఈ కార్యక్రమానికి ప్రపంచవ్యాప్తంగా పలు ప్రముఖ సంస్థల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, వివిధ రంగాలకు చెందిన నిపుణులు హాజరవుతున్నారని ఆయన పేర్కొన్నారు.తెలంగాణ ప్రభుత్వం తరఫున అధికారికంగా ఆహ్వానాన్ని అందించిన కోమటిరెడ్డి, సమ్మిట్ ప్రాధాన్యతను ముఖ్యమంత్రికి తెలియజేశారు.

# చదువే బలమైన ఆయుధం

- ఏపీ డిప్యూటీ సీఎం పవన్
- లక్షలాది మెదళ్లను కదిలించే శక్తి విద్యకు మాత్రమే ఉంది
- చిలకలూరిపేటలో మెగా పీటీఎంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం పవన్
- విద్యార్థులు ప్రదర్శించిన ఆత్మరక్షణ విద్యలను తిలకించిన పవన్ కల్యాణ్



**తొలివార్త, అమరావతి, డిసెంబర్ 05 :** నేటితరం విద్యార్థుల ఆలోచనలు, ప్రవర్తనే మన దేశ భవిష్యత్తును నిర్దేశిస్తాయని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ప్రతి విద్యార్థిలోనూ నిగూఢమైన శక్తి దాగి ఉంటుందని దాన్ని వెలికితీసి విద్యార్థులను ప్రతిభావంతులుగా తయారు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేట శ్రీ శారదా జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన మెగా పేరెంట్-టీచర్ మీటింగ్‌కు పవన్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అంతకుముందు విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ - మిగతా 2 లో

# అడిగి మరీ విద్యాశాఖ తీసుకున్నా

- విద్యాశాఖ మంత్రి లోకేశ్
- పార్వతీపురం మన్యం జిల్లా భామిని గ్రామంలో మెగా టీచర్ పేరెంట్ మీటింగ్‌లో పాల్గొన్న మంత్రి లోకేశ్
- టీచర్ల బదిలీలు పారదర్శకంగా జరిగేలా ఒక చట్టం తీసుకొచ్చామని వెల్లడి
- ఆంధ్రా మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ దేశంలోనే నెం.1 చేయాలని సీఎం ఆదేశించారన్న మంత్రి లోకేశ్
- పాఠశాలలను రాజకీయాలకు దూరంగా ఉంచాలని సీఎం ఆదేశించారని మంత్రి లోకేశ్ తెలిపారు
- దేశ భవిత తరగతి గదుల్లోనే రూపు దిద్దుకుంటుందని సీఎం విశ్వసిస్తారని చెప్పారు



**తొలివార్త, మన్యం, డిసెంబర్ 05 :** పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చాలని తల్లిదండ్రులకు విద్యాశాఖ మంత్రి లోకేశ్ పిలుపునిచ్చారు. విద్యాశాఖలో అనేక సంస్కరణలు తీసుకొచ్చామని తెలిపారు. పాఠశాలలను రాజకీయాలకు దూరంగా ఉంచాలని సీఎం ఆదేశించారని దానికి అనుగుణంగా చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. పార్వతీపురం మన్యం జిల్లా భామిని గ్రామంలో సీఎం చంద్రబాబుతో కలిసి లోకేశ్ మెగా టీచర్ పేరెంట్ మీటింగ్ పాల్గొన్నారు. ఏపీ మోడల్ స్కూల్‌లో భోదనకు సంబంధించిన వినూత్న పద్ధతుల ప్రదర్శనను తిలకించారు. రాష్ట్ర సమగ్ర శిక్షా - మిగతా 2 లో

### ఏపీ విద్యారంగాన్ని

## దేశంలోనే అగ్రస్థానంలో నిలుపుతాం

- ముఖ్యమంత్రి చంద్రబాబు
- ప్రైవేట్ కంటే ప్రభుత్వ స్కూళ్లలోని టీచర్లే బెస్ట్
- ప్రభుత్వ బడుల్లో 18 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు ఉన్నారని వెల్లడి
- విదేశీ విద్య కోసం 'కలలకు రెక్కలు' పథకం కింద పావలా వడ్డీకే రుణాలు
- మూడేళ్లలో ఏపీ విద్యారంగాన్ని దేశంలోనే అగ్రస్థానంలో నిలుపుతామని హామీ
- విద్యార్థుల్లో నూతన ఆవిష్కరణలు ప్రోత్సహించేందుకు ఇన్నోవేటర్స్ సమ్మిట్



**తొలివార్త, మన్యం, డిసెంబర్ 05 :** ప్రైవేట్ పాఠశాలలతో పోలిస్తే ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులపై ఉపాధ్యాయులు ఎక్కువ శ్రద్ధ చూపే అవకాశం ఉందని, ప్రభుత్వ టీచర్లే ఉత్తమమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రభుత్వ బడుల్లో ఉపాధ్యాయ-విద్యార్థి నిష్పత్తి మెరుగ్గా ఉందని, ప్రతి 18 మంది విద్యార్థులకు ఒక టీచర్ అందుబాటులో ఉండగా, ప్రైవేట్ పాఠశాలల్లో 25 మందికి ఒకరే ఉన్నారని ఆయన గణాంకాలతో సహా వివరించారు. పార్వతీపురం మన్యం జిల్లా, భామినిలోని - మిగతా 2 లో

# సంపాదకీయం

## ఏకగ్రీవాల మతలబేమిటి



ప్రజాస్వామ్య స్ఫూర్తికి నిదర్శనంగా నిలవాల్సిన గ్రామపంచాయతీ ఎన్నికలు ఏకగ్రీవాలు, వేలం పాటలుగా మారిపోయాయి. సర్పంచ్, వార్డు స్థానాలు ఈ ఎన్నికల్లో బేరసారాలకు వేదికలుగా మారిపోయాయి. ఒకప్పుడు గ్రామంలో బడి, రోడ్లు, తాగునీరు... వంటి సదుపాయాలు కల్పించి, గ్రామంలోని సమస్యలను పరిష్కరించగలిగే సామర్థ్యం ఉన్నవారిని సర్పంచ్‌గా ప్రజలు ఏకగ్రీవంగా ఎన్నుకునేవారు. ఏకగ్రీవ గ్రామాలకు ప్రభుత్వం సైతం కొన్ని నిధులను ఇచ్చేది. కానీ ప్రస్తుత ఎన్నికల్లో డబ్బే ప్రధానపాత్ర పోషిస్తోంది. ఈ ఏకగ్రీవాల ద్వారా పెత్తందారుల చేతుల్లోకి స్థానిక స్వపరిపాలనా వ్యవస్థ జారుకుంటుంది. 'మంత్రుల దగ్గరకు వెళ్లి పని చేయించుకొనే వారికే ఓటు వేయాలి' అంటూ సీఎం రేవంత్ ఇటీవల బహిరంగంగా చెప్పడం ఏ విలువలకు ప్రాతిపదిక? అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో తరచుగా కన్పించే ఓట్ల కొనుగోలు విధానం గ్రామ పంచాయతీ ఎన్నికల్లోకి కూడా ప్రవేశించింది. స్థానిక ఎన్నికల వ్యవస్థను ధన ప్రభావితంగా మార్చివేసింది. గత ఎన్నికల్లో ఒక్కో సర్పంచ్ అభ్యర్థి 50లక్షల నుంచి కోటి రూపాయల వరకూ ఖర్చు చేశారు. అనంతరం గ్రామంలో చేపట్టిన పనులకు నిధులు విడుదల కాక అప్పుల పాలయ్యారు. బిల్లులు రాక కొందరు సర్పంచ్‌లు ఆత్మహత్యలు చేసుకున్నారు. ప్రస్తుత ఎన్నికల్లో మతం కూడా ప్రధానపాత్ర పోషిస్తోంది. గుడి, చర్చి, మసీదుల నిర్మాణ ప్రతిపాదనలతో 'పంచాయతీ' అభ్యర్థులు ప్రజల ముందుకు వస్తున్నారు. కొన్ని గ్రామాల్లో అక్కడి పెత్తందారులే ఏకగ్రీవం పేరుతో తమకు అనుకూలమైన, ఆర్థిక పరిపుష్టి ఉన్నవారిని రంగంలో దింపుతున్నారు. దీనివల్ల ప్రజాసేవ చేయడానికి ముందుకు వచ్చే పేద ప్రజలకు పోటీచేసి, నాయకులుగా ఎదిగే అవకాశం సన్నగిల్లుతోంది.ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా జరుగుతున్న ఇలాంటి ఏకగ్రీవ విధానాల్లో ప్రభుత్వం, న్యాయవ్యవస్థ జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఉంది. మన రాజ్యాంగంలోని ఆర్టికల్ 243(జి) స్థానిక స్వపరిపాలన ఉద్దేశ్యం%-% 'పరిపాలన, రాజకీయ, సాంఘిక సమానత్వం సాధించడం' అని నిర్దేశించింది. ధన, కుల, మత ప్రమేయంతో జరిగే ఈ ఏకగ్రీవాలు చట్టవిరుద్ధం. ఇలాంటి తప్పుడు విధానాలను ఎన్నికల్లో నిరోధించడానికి తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం సవరణ చేయాల్సిన అవసరం ఉంది. ఎన్నికల్లో ధన ప్రభావాన్ని తొలగించి ప్రజాస్వామ్య స్ఫూర్తిని నిలబెట్టవలసిన ప్రధాన బాధ్యత ప్రభుత్వంపైన, గ్రామీణ ఓటర్లపైన ఉంది.

## తెలంగాణ అభివృద్ధి కోసం ఎవరినైనా కలుస్తా, ఎవరితోనైనా మాట్లాడతా

**మొదటిపేజీ తరువాయి** – స్ఫూర్తినిస్తాయని తెలిపారు. తెలంగాణ వస్తే సమస్యలు పరిష్కారం అవుతాయని వరంగల్ జిల్లా ప్రజలు ఆశించారని, కుర్చీలో కూర్చున్న వారి ఆస్తులు పెరిగాయి కానీ, ప్రజల జీవితాలు మారలేదని రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మీ ఓటునే ఆయుధంగా మార్చి గడీల పాలనను కూల్చారని ప్రజలను ప్రశంసించారు.ప్రజాపాలనకు రెండేళ్లు పూర్తవుతోందని రేవంత్ రెడ్డి వివరించారు. వరి వేస్తే ఉరి వేసుకున్నట్టే అని ఆనాటి సీఎం కేసీఆర్ అన్నారని గుర్తుచేశారు. ఈ ప్రభుత్వం మాత్రం రైతు పండించిన చివరి గింజ వరకు కొంటోందని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ వస్తే కరెంట్ ఉండదని ఆనాటి సీఎం దుష్ప్రచారం చేశారని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. రైతు బంధు బంద్ అవుతుందని ప్రజలను బెదిరించారన్నారు. కాంగ్రెస్ పవర్‌లోకి వచ్చాక రాష్ట్రాన్ని దోచుకున్న వారి పవర్ మాత్రమ్ కట్ అయ్యిందని రేవంత్ రెడ్డి తెలిపారు.వ్యవసాయానికి ఉచిత విద్యుత్‌పై పేటెంట్ హక్కు ఉన్నది కాంగ్రెస్ పార్టీకి మాత్రమేనని రేవంత్ రెడ్డి వివరించారు. గత సీజన్‌లో 9 రోజుల్లోనే రూ.9వేల కోట్లను రైతు భరోసా కింద అన్నదాతలకు ఇచ్చామన్నారు. ఈ దేశంలో వరి అత్యధికంగా పండిస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని వివరించారు. సన్న వడ్లకు క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తున్నామని ఆయన పునరుద్ఘాటించారు.గత ప్రభుత్వం పదేళ్ల పాటు పేదలకు కొత్తగా ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. రాష్ట్రంలో 1.10 కోట్ల రేషన్ కార్డుల ద్వారా 3.10 కోట్ల మంది లబ్ధిదారులకు సన్నబియ్యాన్ని ఇస్తున్నామన్నారు. రేషన్ కార్డుల్లో కొత్తవారికి చేర్పులు, మార్పులకు అవకాశం కల్పించామన్న రేవంత్ రెడ్డి, సన్నబియ్యం ద్వారా పేదల ఆకలి తీరుస్తున్నామని అన్నారు. తెలంగాణ అభివృద్ధి కోసం ఎవరినైనా కలుస్తా ఎవరితోనైనా మాట్లాడతానని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అందరూ అండగా నిలిస్తే ఢిల్లీనైనా ఢీకొడతానని అన్నారు.

## తిరుమల కొండపై డ్రోన్ కలకలం

**మొదటిపేజీ తరువాయి** – తిరుమల పుణ్యక్షేత్రంలో మరోమారు డ్రోన్ కెమెరా కలకలం సృష్టించింది. అత్యంత కట్టుదిట్టమైన భద్రత ఉండే కొండపైకి ఇద్దరు భక్తులు డ్రోన్‌ను తీసుకురావడం, దానిని యథేచ్ఛగా ఎగురవేయడం తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ ఘటన టీటీడీ భద్రతా వైఫల్యాన్ని మరోసారి ఎత్తిచూపింది.వివరాల్లోకి వెళితే... అర్జున్ దాస్, సులక్షణ దాస్ అనే ఇద్దరు ఎన్నారై భక్తులు తిరుమలకు డ్రోన్ కెమెరాను తీసుకువచ్చారు. అలిపిరి వద్ద ఉండే మూడంచెల భద్రతా తనిఖీ వ్యవస్థను దాటుకుని దీనిని కొండపైకి తీసుకెళ్లడం గమనార్హం. అనంతరం శిలాతోరణం సమీపంలో ఆ భక్తుడు డ్రోన్‌ను గాల్లోకి ఎగురవేశారు. దీనిని గమనించిన స్థానికులు, ఇతర భక్తులు వెంటనే టీటీడీ విజిలెన్స్ సిబ్బందికి సమాచారం అందించారు.హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్న విజిలెన్స్ అధికారులు డ్రోన్‌ను ఎగరేస్తున్న వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారిని ఇస్కాన్‌కు చెందిన ఎన్నారైలుగా గుర్తించారు. డ్రోన్ కెమెరాను స్వాధీనం చేసుకుని, అందులో రికార్డయిన దృశ్యాలను పరిశీలిస్తున్నారు. అనంతరం నిందితులను విచారణ నిమిత్తం పోలీసులకు అప్పగించారు.ఆగమశాస్త్రం ప్రకారం శ్రీవారి ఆలయంపై ఎలాంటి వస్తువులు, విమానాలు ఎగరడంపై పూర్తి నిషేధం ఉంది. భద్రతా కారణాల దృష్ట్యా కూడా తిరుమలలో డ్రోన్లపై నిషేధం విధించారు. అయినప్పటికీ గతంలోనూ ఇలాంటి ఘటనలు పలుమార్లు జరిగాయి. పటిష్ఠమైన భద్రత ఉందని చెబుతున్నప్పటికీ, డ్రోన్లు, మొబైల్ ఫోన్లు ఆలయం వద్దకు చేరుతుండటంపై భక్తుల నుంచి ఆందోళన వ్యక్తమవుతోంది. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా టీటీడీ కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## అన్ని కాలాలు మనకు అనుకూలంగా ఉండవు



**మొదటిపేజీ తరువాయి** – ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. మళ్ళీ మన ప్రభుత్వం వస్తుందని, తెలం గాణ పల్లెలకు మంచి రోజులు వస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అప్పటిదాకా ప్రజలు అధైర్యపడవద్దని ఆయన భరోసా ఇచ్చారు. కొత్త సర్పంచ్‌లు గొప్ప ఆలోచనలతో తమ గ్రామాలను అభివద్ధి చేసుకునేందుకు ముందుకు సాగాలని సూచించారు.కేసీఆర్ దత్తత తీసుకున్న గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని ఎర్రవెల్లి, నర్సన్నపేట గ్రామాల నూతన సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు శుక్రవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. వారిని తన నివాసానికి సాదరంగా ఆహ్వానించిన కేసీఆర్, శాలువాతో సత్కరించి మిఠాయిలు పంచారు. ఈ రెండు గ్రామాల్లో సర్పంచ్, వార్డు మెంబర్లను గ్రామస్థులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ నేపథ్యంలో వారు అధినేతను కలిశారు.నూతనంగా ఎన్నికైన ఎర్రవెల్లి గ్రామ సర్పంచి నారన్నగారి కవితా రామ్మోహన్ రెడ్డి దంపతులు, గ్రామ ఉప సర్పంచ్ ఎడ్మ సబితా కరుణాకర్, వార్డు మెంబర్లు, నర్సన్నపేట గ్రామ సర్పంచ్ గిలక బాల నర్సయ్య, ఇరు గ్రామాలకు చెందిన ప్రముఖులు కేసీఆర్‌ను కలిసిన వారిలో ఉన్నారు. వారిని కేసీఆర్ ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణలోని గ్రామాలన్నీ స్వయం సమృద్ధి చెందాయని తెలిపారు. స్వయం పాలిత కేంద్రాలుగా, గ్రామీణ ఆర్థిక వ్యవస్థలుగా వర్ధిల్లాయని అన్నారు.దళిత, గిరిజన, బహుజన, మహిళా వర్గాలకు, కుల వృత్తులకు తాము అందించిన ప్రోత్సాహం, గ్రామీణాభివృద్ధికి అమలు చేసిన పథకాలు, పల్లె ప్రగతికి అందించిన ఆర్థిక సహకారం తెలంగాణ పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతానికి తోడ్పాటు అందించాయని పేర్కొన్నారు. తాను ముఖ్యమంత్రిగా చేపట్టిన పాలనా సంస్కరణలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని అన్నారు.

# అడిగి మరీ విద్యాశాఖ తీసుకున్నా

**మొదటిపేజీ తరువాయి** – రూపొందించిన ప్రాథమిక నమూనా తరగతి గదిని పరిశీలించారు. విద్యార్థుల మధ్య సీఎం, మంత్రి కూర్చొని వారితో ముచ్చటించారు. తరగతి గదిలో బోధన, తదితర అంశాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.ఆంధ్రా మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ దేశంలోనే నెం.1 చేయాలని సీఎం ఆదేశించారని మంత్రి లోకేశ్ తెలిపారు. అన్న సమానమైన పవన్ కల్యాణ్ నాకు ఎప్పుడూ సలహాలు ఇస్తుంటారని అన్ని విషయాలపై పవన్‌తో ఎప్పుడూ చర్చిస్తూనే ఉంటాని అన్నారు. మధ్యాహ్న భోజనం, స్కూల్ కిట్, మహిళలకు గౌరవం వంటి అంశాలపై చర్చిస్తామని ఎప్పటికప్పుడు నాకు సలహాలు ఇస్తున్న పవన్ అన్నకు ఈ సందర్రేగా కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. విద్యార్థులకు చదువుతో పాటే నైతిక విలువలు ఉండాలి సూచించారు. సమాజంలో నైతిక విలువలు పెంపొందించాలని చాగంటిని సలహాదారుగా నియమించామని



తెలిపారు. కేబినెట్ హోదాతో చాగంటి కోటేశ్వరరావును ప్రభుత్వ సలహాదారుగా నియమించామని కేబినెట్ హోదా ఇచ్చినా ప్రభుత్వ సదుపాయాలను చాగంటి వినియోగించుకోలేదని మంత్రి లోకేశ్ అన్నారు.పాఠశాలలను రాజకీయాలకు దూరంగా ఉంచాలని సీఎం ఆదేశించారని మంత్రి లోకేశ్ తెలిపారు. టీచర్ల బదిలీలు పారదర్శకంగా జరిగేలా ఒక చట్టం తీసుకొచ్చామని దేశ భవిత తరగతి గదుల్లోనే రూపు దిద్దుకుంటుందని సీఎం విశ్వసిస్తారని చెప్పారు. ప్రపంచానికి నైపుణ్యం ఉన్న యువతను అందించాలనే లక్ష్యంతో నడుస్తున్నామని తెలిపారు సీఎం కల నెరవేరాలంటే విద్యావ్యవస్థలో అనేక సంస్కరణలు తీసుకోవాలని గతంలో ఎన్నడూ లేని విధంగా మెగా పీటీఎం సమావేశాలు నిర్వహిస్తున్నామని వివరించారు. అన్ని ప్రాంతాలు సమగ్రంగా అభివ ృద్ధి చెందాలనేది సీఎం లక్ష్యమని తెలిపారు. పిల్లల్లో దేవుళ్లు కనిపిస్తారు అందుకే పిల్లలంటే నాకు బాగా ఇష్టమని తెలిపారు. పిల్లలంటే ఇష్టముండటం వల్లే చంద్రబాబును అడిగి విద్యాశాఖ తీసుకున్నానని మంత్రి లోకేశ్ తెలిపారు.

# 'ఇంటి పోరు' ఇంతింత కాదయా

**మొదటిపేజీ తరువాయి** – అయితే చాలా చోట్ల 'రెబల్స్' బరిలో నిలవడం వల్ల ఇంటి పోరుతో సతమతమవుతున్నారు.బరిలో 476 మంది సర్పంచి అభ్యర్థులు : ఖమ్మం జిల్లాలో తొలి విడతలో 192 గ్రామ పంచాయతీలకు 20 సర్పంచి స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన 172 గ్రామపంచాయతీల్లో సర్పంచి పదవి కోసం 476 మంది పోటీపడుతున్నారు. ఎక్కువ పంచాయతీల్లో ఇద్దరు, ముగ్గురు కాంగ్రెస్ మద్దతుదారులే బరిలో నిలిచారు. ఉపసంహరణ గడువు వరకు అధికార పార్టీ నాయకులు ప్రయత్నించినా రెబెల్స్ శాంతించడం లేదు. దీంతో ఆయా స్థానాల్లో పోటీ అనివార్యం అయింది. బోనకల్లు మండలంలో రాపల్లి, మోటమర్రి, చిన్నబీరవల్లిలో ఈ పరిస్థితి నెలకొంది.మధిర మండలం నాగవరప్పాడులో ముగ్గురు అభ్యర్థులూ కాంగ్రెస్ మద్దతుదారులే. ఇక్కడ ఒక అభ్యర్థికి బీఆర్ఎస్ శ్రేణులు అండగా నిలుస్తున్నట్లు సమాచారం. 450 ఓట్లున్న బయ్యారంలో నలుగురు బరిలో నలిచారు. వీరిలో కాంగ్రెస్ మద్దతుదారులు ముగ్గురు ఉన్నారు. నక్కలగరుబులోనూ అధికార పార్టీ రెండు వర్గాలుగా విడిపోయి ప్రచారం చేస్తోంది. మాటారుపేటలో కాంగ్రెస్, జనసేన (బీఆర్ఎస్ మద్దతుతో) బలపరిచిన అభ్యర్థులు పోటీపడుతున్నారు. ఎర్రుపాలెం మండలంలో పది గ్రామ పంచాయతీల్లో కాంగ్రెస్ మద్దతుదారులు ఇద్దరేసి చొప్పున ఎన్నికల బరిలో ఉన్నారు. చింతకాని మండల కేంద్రంలో కాంగ్రెస్ మద్దతుదారులు ఇద్దరు పోటీపడుతున్నారు. కొణిజర్ల మండలంలో గుబ్బగుర్తి, అన్నవరం, మేకలకుంట, రాజ్యతండా, అమ్మపాలెం, వైరా మండలంలో ఐదుచోట్ల అధికార పార్టీకి 'ఇంటి' పోరు తప్పడం లేదు.మూడో విడత ఎన్నికలు జరిగే ఏడు మండలాల్లోని 191 గ్రామ పంచాయతీల్లో నామిన్లను తీసుకున్నారు. రెండో రోజు సర్పంచి స్థానాలకు సింగరేణి మండలంలో 73, కల్లూరు మండలంలో 35, సత్తుపల్లి మండలంలో 34, వేంసూరు మండలంలో 29, ఏన్కూరు మండలంలో 21, పెనుబల్లి మండలంలో 12 నామపత్రాలు దాఖలయ్యాయి. ఇవాళ చివరిరోజు కావడంతో కార్యాలయాల వద్ద రద్దీ కనిపించింది.రెండో విడత ఎన్నికలు జరిగే గ్రామ పంచాయతీల్లో నామినేషన్ వేసిన పలువురు అభ్యర్థులను వివిధ పార్టీల నాయకులు బుజ్జగించే పనిలో పడ్డారు. వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉంది. ఖమ్మం గ్రామీణం, కూసుమంచి, తిరుమలాయపాలెం, నేలకొండపల్లి మండలాల్లో 183 గ్రామ పంచాయతీల్లో సర్పంచి స్థానాలకు 1,055 నామపత్రాలు దాఖలయ్యాయి. ఆయా మండలాల్లో కాంగ్రెస్




బలపరిచిన అభ్యర్థుల జాబితాను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు.ఖమ్మం గ్రామీణ మండలం కాచరాజుగూడెంలో అధికార పార్టీ నాయకులు ఆరుగురు, జీళ్లచెరువు, నేలకొండపల్లి, తిరుమలాయపాలెం మండలంలోని కాకరవాయి, బీరోలులో ఇద్దరేసి చొప్పున, కొక్కిరేణిలో ముగ్గురు అభ్యర్థులు పోటీపడుతున్నారు. కాంగ్రెస్ మద్దతుదారులతో పాటు విపక్షాలు బలపరిచిన అభ్యర్థులనూ బరిలోంచి తప్పిచేందుకు రాయబారాలు సాగుతున్నాయి.

# ప్రైవేట్ కంటే ప్రభుత్వ స్కూళ్లల్లోని టీచర్లే బెస్ట్

**మొదటిపేజీ తరువాయి** – ఏపీ మోడల్ హైస్కూల్‌లో నిర్వహించిన "మెగా పేరెంట్ టీచర్ మీటింగ్-3.0" కార్యక్రమంలో పాల్గొన్న సీఎం, రాష్ట్ర విద్యా వ్యవస్థను పటిష్టం చేసేందుకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, "గత ప్రభుత్వం ఉపాధ్యాయులను అవమానించింది, మద్యం షాపుల వద్ద డ్యూటీలు వేసింది. కానీ మా ప్రభుత్వం టీచర్లకు గౌరవం ఇస్తుంది. మెగా డీఎస్సీ ద్వారా వేలాది ఉపాధ్యాయులను నియమించాం. పారదర్శకంగా బదిలీలు చేపట్టాం. టీచర్లను గౌరవించే బాధ్యత మాది, పిల్లలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులది," అని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకోవాలని అందరూ కోరుకునే పరిస్థితిని తీసుకొస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

**'కలలకు రెక్కలు'.. విదేశీ విద్యకు భరోసా**

రాష్ట్రంలోని విద్యార్థులు ఉన్నత, విదేశీ విద్యకు దూరమవ్వకూడదనే లక్ష్యంతో 'కలలకు రెక్కలు' అనే సరికొత్త పథకాన్ని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఈ పథకం కింద విదేశాల్లో చదువుకోవాలనుకునే విద్యార్థులకు అయ్యే ఖర్చు మొత్తాన్ని పావలా వడ్డీకే రుణంగా అందిస్తామని హామీ ఇచ్చారు. ఉన్నత చదువుల కోసం విద్యార్థులు తమ ఆశయాలను చంపుకోవాల్సిన



అవసరం లేదని భరోసా ఇచ్చారు. మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో రాబోయే మూడేళ్లలో ఆంధ్రప్రదేశ్ విద్యా విధానానికి దేశంలోనే ప్రథమ స్థానం దక్కేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా, విద్యాశాఖను సమర్థంగా నిర్వహిస్తున్నారంటూ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ను చంద్రబాబు అభినందించారు.

**ఆవిష్కరణలకు పెద్దపీట.. ఇన్నోవేటర్స్ సమ్మిట్**

విద్యార్థుల్లో సృజనాత్మకతను, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు వచ్చే ఏడాది జనవరిలో "స్టూడెంట్స్ ఇన్నోవేటర్స్ పార్టనర్‌షిప్ సమ్మిట్" నిర్వహిస్తామని సీఎం ప్రకటించారు. ఏడో తరగతి నుంచే విద్యార్థులను వినూత్నంగా ఆలోచించేలా తీర్చిదిద్దుతామని, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో వారి ప్రతిభను గుర్తించి పారిశ్రామికవేత్తలతో సమావేశమయ్యే అవకాశం కల్పిస్తామని చెప్పారు. భామిని మోడల్ స్కూల్‌లోని ల్యాబ్స్‌ను పరిశీలించిన ఆయన, 'క్లిక్కర్ టూల్' ద్వారా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని ఎప్పటికప్పుడు అంచనా వేసే విధానాన్ని ప్రశంసించారు. 'స్కై, మౌంటెన్, స్టీమ్'గా విద్యార్థులను వర్గీకరించి, వారి బలాబలాలకు అనుగుణంగా బోధన చేయడం మంచి ఫలితాలనిస్తుందన్నారు.

**విలువలతో కూడిన విద్య.. సంపూర్ణ వికాసం**

చదువుతో పాటు విద్యార్థుల్లో నైతిక విలువలను పెంపొందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం తెలిపారు. ఇందులో భాగంగానే చాగంటి కోటేశ్వరరావు ప్రవచనాలను విద్యార్థులకు అందిస్తున్నామని చెప్పారు. నాణ్యమైన మధ్యాహ్న భోజనం కోసం 'డొక్కా సీతమ్మ' పథకాన్ని, రాజకీయ రంగులు లేని స్టూడెంట్ కిట్లను అందిస్తున్నామని గుర్తుచేశారు. శనివారం 'నో బ్యాగ్ డే' వంటి కార్యక్రమాలతో విద్యార్థులు కష్టంగా కాకుండా ఇష్టంగా చదువుకునే వాతావరణం కల్పిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్, స్థానిక ఎమ్మెల్యే, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అనంతరం సీఎం, మంత్రి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.

# చదువే బలమైన ఆయుధం

**మొదటిపేజీ తరువాయి** – ఎగ్జిబిషన్‌ను ఆయన తిలకించారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో మాట్లాడారు.చదువే బలమైన ఆయుధమని లక్షలాది మెదళ్లను కదిలించే శక్తి విద్యకు మాత్రమే సాధ్యమని పవన్ అన్నారు. గురువును దైవంగా భావించే సంస్కృతి మనదని చెప్పారు. పిల్లల జీవితాలను ఉపాధ్యాయులే ఎక్కువ ప్రభావితం చేస్తారన్నారు. పాఠశాలలో సరైన గ్రంథాలయం, కంప్యూటర్ ల్యాబ్ లేని విషయం తెలుసుకున్న పవన్ కల్యాణ్ పూర్తిస్థాయి గ్రంథాలయంతో పాటు 25 కంప్యూటర్లను తన సొంత ఖర్చుతో సమకూరుస్తానని హామీ ఇచ్చారు.ఆడుకునేందుకు సరైన గ్రౌండ్ లేదని విద్యార్థులు చెప్పడంతో అందుకు తగిన స్థలం చూడాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఒకప్పుడు నాయకులు పాఠశాలల కోసం భూములు ఇచ్చేవారని ఇప్పుడు భూములు లాక్కోవడం వల్లే క్రీడా మైదానాలు లేకుండా పోయాయని ఈ సందర్భంగా పవన్ వ్యాఖ్యానించారు. చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో ఇలాంటి సమావేశాలు ఎప్పుడు జరగలేదన్నారు. పవన్ కల్యాణ్‌తో 1998లో సినిమా తీయాలని భావించినట్లు ఆయన గుర్తుచేసుకున్నారు. రాజకీయాల్లోకి రావడంతో అది సాధ్యం కాలేదన్నారు." విద్యార్థులకు ఉపాధి కల్పించేలా నైపుణ్యాలు అందించాలి. జాతీయ విద్యా విధానంలో స్కిల్ బేస్డ్ లెర్నింగ్ ఉండాలని ప్రధానికి విన్నవించా. కూటమి నాయకులు పిల్లలకు గ్రంథాలయం సదుపాయాలు కల్పించాలి. మెగా పీటీఎం సమావేశానికి మా ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోంది. మెగా పీటీఎం సమావేశాలు నిర్వహించాలన్న లోకేశ్ ఆలోచన అద్భుతం. పిల్లలు ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ అద్భుతంగా ఉంది. స్కూల్ క్రీడా మైదానం సరిపోవట్లేదని విద్యార్థులు నా దృష్టికి తెచ్చారు. విద్యార్థులకు క్రీడా మైదానం సమకూర్చేలా ఉన్నతాధికారులు పరిశీలించాలి. శ్రీశారదా జెడ్పీ ఉన్నత పాఠశాలలో గ్రంథాలయం ఏర్పాటు చేస్తా. పిల్లల ఆలోచనలు మెరుగుపరిచేందుకు గ్రంథాలయం ఎంతో అవసరం. ప్రభుత్వ పాఠశాలల్లో గ్రంథాలయాల ఏర్పాటుకు జనసేన నేతలు కృషి చేయాలి. శ్రీశారదా జెడ్పీ ఉన్నత పాఠశాలకు 25 కంప్యూటర్లు అందజేస్తాను.మరోవైపు ప్రభుత్వ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మెగా పేరెంట్-టీచర్ మీటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ కలయిక దినోత్సవంలో మంత్రి సంధ్యారాణి పాల్గొన్నారు. విద్యార్థులను ఉపాధ్యాయులు దండించినప్పుడు తల్లిదండ్రులు సహకరించాలని అప్పుడే పిల్లల భవిష్యత్తు బాగుపడుతుందని అన్నారు. విద్యార్థులకు తల్లిదండ్రులే తొలి గురువులని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి అన్నారు.పుట్టపర్తిలోని పాఠశాలలో మెగా పేరెంట్స్,టీచర్స్ సమావేశం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం విద్యకు తొలి ప్రాధాన్యత ఇస్తోందని రానున్న మూడేళ్లలో నాణ్యమైన విద్యకు గట్టి పునాదులు వేస్తామని ఎమ్మెల్యే అన్నారు. కూటమి ప్రభుత్వం విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకువస్తోందని టీడీపీ ఇంఛార్జ్ గూడూరి ఏరిక్షన్ బాబు వెల్లడి ంచారు. ప్రకాశం జిల్లా యర్రగొండపాలెంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించారు. వివిధ జిల్లా, రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొని విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

# ద్వైపాక్షిక సహకారంపై మోదీ-పుతిన్ సంయుక్త ప్రకటన

**మొదటిపేజీ తరువాయి** – భారత్, రష్యా మధ్య దశాబ్దాలుగా కొనసాగుతున్న వ్యూహాత్మక బంధం మరో చారిత్రక మైలురాయిని చేరుకుంది. ఇరు దేశాల మధ్య వాణిజ్య, ఆర్థిక సంబంధాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లే లక్ష్యంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ శుక్రవారం కీలక ఒప్పందాలపై ఏకాభిప్రాయానికి వచ్చారు. 2030 వరకు ద్వైపాక్షిక వాణిజ్యాన్ని విస్తరించేందుకు ఉద్దేశించిన ఒక సమగ్ర ఆర్థిక సహకార కార్యక్రమానికి ఇరువురు నేతలు ఆమోదం తెలిపారు. ఈ చారిత్రక భేటీ అనంతరం ఇరువురు నేతలు సంయుక్తంగా మీడియా సమావేశంలో మాట్లాడారు.

**అంబరాన్నంటే లక్ష్యాలు... కొత్త శిఖరాలకు వాణిజ్యం**

ఈ సమావేశంలో ఇరు దేశాలు అత్యంత ప్రతిష్టాత్మక లక్ష్యాలను నిర్దేశించుకున్నాయి. 2025 నాటికి పరస్పర పెట్టుబడులను 50 బిలియన్ డాలర్లకు, 2030 నాటికి వార్షిక ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 100 బిలియన్ డాలర్లకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ప్రధాని మోదీ వెల్లడించారు. ఈ లక్ష్య సాధనలో భాగంగా యురేషియన్ ఎకనామిక్ యూనియన్‌తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని (%ఖీూా%) వీలైనంత త్వరగా ముగించేందుకు ప్రయత్నిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ దీర్ఘకాలిక ఆర్థిక ప్రణాళిక, భారత్-రష్యా మధ్య వాణిజ్య సంబంధాలకు ఒక స్పష్టమైన దిశానిర్దేశం చేస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.



**ఇంధనం నుంచి ఎరువుల వరకు... ఒప్పందాల వెల్లువ**

ఈ సమావేశంలో ఇరు దేశాల నేతల సమక్షంలో పలు కీలక రంగాల్లో అవగాహన ఒప్పందాలు జరిగాయి. ముఖ్యంగా, అభివృద్ధి చెందుతున్న భారత ఆర్థిక వ్యవస్థకు నిరంతరాయంగా ఇంధనాన్ని సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉన్నామని అధ్యక్షుడు పుతిన్ హామీ ఇచ్చారు. ఇది భారతదేశ ఇంధన భద్రతకు ఎంతో కీలకమైన భరోసా. అదేవిధంగా, ఎరువుల రంగంలో ఒక పెద్ద ముందడుగు పడింది. రష్యాకు చెందిన ప్రముఖ సంస్థ 'యురాల్‌కెమ్'తో భారతీయ కంపెనీలు కలిసి రష్యాలో ఒక యూరియా ప్లాంట్‌ను ఏర్పాటు చేసేందుకు ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఇది ద్వైపాక్షిక పారిశ్రామిక సహకారంలో ఒక ముఖ్యమైన పరిణామం. దీనివల్ల భారత రైతాంగానికి ఎరువుల సరఫరా మెరుగుపడనుంది.వీటితో పాటు ఆహార భద్రత, నౌకాయాన శిక్షణ, వైద్య శాస్త్రాలు, వినియోగదారుల రక్షణ, పోర్టులు, షిప్పింగ్ రంగాల్లో సహకారాన్ని పెంపొందించుకునేందుకు కూడా ఒప్పందాలు జరిగాయి. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా , రష్యాకు చెందిన వినియోగదారుల రక్షణ సంస్థ మధ్య కుదిరిన ఒప్పందం ఇరు దేశాల మధ్య ఆహార ఉత్పత్తుల వాణిజ్యానికి మరింత ఊతమిస్తుంది. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ, ఇరు దేశాల సంబంధాలు అనేక చారిత్రక మైలురాళ్లను చేరుకుంటున్న తరుణంలో అధ్యక్షుడు పుతిన్ పర్యటన జరగడం సంతోషంగా ఉందన్నారు. "గత పదేళ్లలో ప్రపంచం ఎన్నో ఒడిదొడుకులను చూసింది. ఈ గందరగోళం మధ్య కూడా భారత్-రష్యా స్నేహం కాలపరీక్షకు నిలిచింది. దాదాపు 25 ఏళ్ల క్రితం, అధ్యక్షుడు పుతిన్ మన వ్యూహాత్మక భాగస్వామ్యానికి పునాది వేశారు" అని మోదీ గుర్తుచేశారు.అంతర్జాతీయంగానూ సహకారాన్ని విస్తరిస్తూ, భారత్ నేతృత్వంలో ఏర్పాటైన 'ఇంటర్నేషనల్ బిగ్ క్యాట్ అలయన్స్' ఫ్రేమ్‌వర్క్ ఒప్పందంలో చేరేందుకు రష్యా అంగీకరించింది. ఇది పర్యావరణ పరిరక్షణలో ఇరు దేశాల ఉమ్మడి నిబద్ధతకు నిదర్శనం. మొత్తంగా ఈ భేటీ, కేవలం రక్షణ, ఇంధనం వంటి సంప్రదాయ రంగాలకే పరిమితం కాకుండా, ఆర్థిక, పారిశ్రామిక, పర్యావరణ రంగాల్లోనూ భారత్-రష్యా బంధాన్ని కొత్త శిఖరాలకు చేర్చేందుకు బలమైన పునాది వేసింది.

తొలివార్త
శనివారం 06 - 12 - 2025

# అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టివేత

**బైక్ స్వాదినం, వ్యక్తిపై కేసు నమోదు**



**చౌటుప్పల్,డిసెంబర్05 (తొలివార్త) :** చౌటుప్పల్ మండల పరిధి కొయ్యలగూడెంలో అక్రమంగా తరలిస్తున్న మద్యం చౌటుప్పల్ పోలీసులు పట్టుకున్నారు.సిఐ మన్మధకుమార్ తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం మధ్యాహ్నం 02:00గంటల సమయంలో కొయ్యలగూడెం రోడ్డు నందు మద్యం అక్రమంగా తరలిస్తున్నట్లు నమ్మదగిన సమాచారం రాగా మేము వెంటనే కొయ్యలగూడెం రోడ్డునకు వెళ్లి అక్కడ వాహనాలు తనిఖీ చేస్తుండగా సుమారు 02:10 గంటలకు ఎపి 20 ఎఎల్ 2409 నెంబర్ గల బైక్ ను దానిని తనిఖీ చేయగా అందులో మద్యం 8పీఎం (750ఎంఎల్)-12 బాటిల్స్ గుర్తించడం జరిగింది.అతని వివరాలు తెలుసుకొనగా పీపల్ పహాడ్ గ్రామానికి చెందిన ఉడుగు వంశీ కృష్ణ(27)గా గుర్తించామన్నారు.మద్యం బాటిళ్లను మహాలక్ష్మి వైన్స్ కొయ్యలగూడెం నందు కొనుగోలు చేసినట్లు తెలిపినాడు.దానికి సంబంధించిన బిల్లు కూడా లేదు.వెంటనే ఆట్టి మద్యం బాటిల్స్ ను,బైక్ ను పోలీస్ స్టేషన్ కు తరలించి అక్రమ మద్యం కేసులను నమోదు చేయడం జరిగిందని సిఐ మన్మధకుమార్ తెలిపారు.

# యువకుడైన తనను గెలిపించాలి

**వింజమూరు నాలుగో వార్డ్ మెంబర్ నూనె జగన్ యాదవ్**



**చింతపల్లి, డిసెంబర్ 5(తొలివార్త) :** ఉమ్మడి నల్గొండ జిల్లా చింతపల్లి మండలం వింజమూరు గ్రామపంచాయతీ నాలుగవ వార్డు సభ్యుడిగా ప్రజలకు సేవ చేయాలని లక్ష్యంతో పోటీలో నిలబడుతున్నానని యువకుడు ఉత్సాహవంతుడు అయిన తనను గెలిపిస్తే గ్రామ అభ్యుదయం కోసం గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తారని, నూనె జగన్ కోరారు.శుక్రవారం నాడు ఆయన పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేస్తూ ప్రజా సేవే లక్ష్యంగా గ్రామ అభివృద్ధే ఎజెండాగా పనిచేస్తానని అన్నారు. గ్రామంలో ఇప్పటికే ఎన్నో సమస్యలు ఉన్నాయని ఆ సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయడమే కాక సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని జగన్ అన్నారు.తాను ఒకటి రెండు రోజుల్లో తన నామ పత్రాలు వేస్తారని ఈలోపు సమాజాన్ని చూస్తున్న ప్రతి పాత్రికేయులు తనకు సహకారం అందిస్తే భవిష్యత్తులో సమాజానికి గ్రామానికి తన వంతు సహకారం అందజేస్తానని కాంగ్రెస్ నాలుగో వార్డ్ అభ్యర్థి నూనె జగన్ అన్నారు.

# హైదరాబాద్‌లో భారీ హవాలా రాకెట్ గుట్టురట్టు

**రూ.4.05 కోట్లు స్వాధీనం**

**కారులో తరలిస్తున్న రూ.4.05 కోట్ల హవాలా సొమ్ము స్వాధీనం**

**హైదరాబాద్ పోలీసులకు చిక్కిన గుజరాత్ వ్యాపారులు ఇద్దరు**

**నాగ్‌పూర్ నుంచి బెంగళూరుకు అక్రమంగా డబ్బు రవాణా**

**చీటింగ్ కేసులో నిందితుడిని పట్టుకోగా వెలుగులోకి వచ్చిన రాకెట్**

**నేరం అంగీకరించిన ప్రధాన నిందితుడు ప్రకాశ్ ప్రజాపతి**



హైదరాబాద్ పోలీసులు భారీ హవాలా రాకెట్‌ను ఛేదించారు. కారులో అక్రమంగా తరలిస్తున్న రూ.4.05 కోట్ల నగదును స్వాధీనం చేసుకుని, ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. నాగ్‌పూర్ నుంచి బెంగళూరుకు ఈ హవాలా డబ్బును తరలిస్తున్నట్లు అధికారులు శుక్రవారం వెల్లడించారు.నార్త్ జోన్ డీసీపీ ఎస్. రష్మీ పెరుమాళ్ ఈ వివరాలను మీడియాకు వెల్లడించారు. విశ్వసనీయ సమాచారం మేరకు, మహబూబ్‌నగర్ జిల్లా అడ్డకల్ పోలీస్ స్టేషన్ పరిధిలో బోయిన్‌పల్లి పోలీసులు తనిఖీలు చేపట్టారు. మహారాష్ట్ర రిజిస్ట్రేషన్ ఉన్న హ్యుందాయ్ క్రెటా కారులో ప్రయాణిస్తున్న ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. నిందితులను గుజరాత్‌కు చెందిన వ్యాపారులు ప్రకాశ్ మోతీభాయ్ ప్రజాపతి (30), ప్రగ్నేశ్ కీర్తిభాయ్ ప్రజాపతి (28)గా గుర్తించారు.వీరిలో ప్రధాన నిందితుడైన ప్రకాశ్ ప్రజాపతిపై 2024 డిసెంబర్ 7న బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో చీటింగ్ కేసు నమోదైంది. హైదరాబాద్ నాగోల్‌కు చెందిన విశ్వనాథ్ చారి అనే వ్యక్తిని క్యాష్-ఆర్‌టీజీఎస్ డీల్ పేరుతో రూ.50 లక్షలు మోసం చేశాడనే ఆరోపణలపై భారతీయ న్యాయ సంహిత (%దీమీ%) సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.ఈ చీటింగ్ కేసు దర్యాప్తులో భాగంగానే ప్రకాశ్ కదలికలపై నిఘా పెట్టిన పోలీసులు, శుక్రవారం అతడిని పట్టుకున్నారు. విచారణలో, తాను రూ.50 లక్షలు మోసం చేసినట్లు, అలాగే రూ.4.05 కోట్ల హవాలా డబ్బును తరలిస్తున్నట్లు ప్రకాశ్ అంగీకరించాడని డీసీపీ తెలిపారు. స్వాధీనం చేసుకున్న నగదు మూలాలు, సంబంధాలపై లోతుగా దర్యాప్తు చేస్తున్నట్లు ఆమె వివరించారు.

# కోకాపేట నియోపోలిస్ భూములతో హెచ్ఎండీఏకు కాసుల వర్షం




హైదరాబాద్ శివారు ప్రాంతమైన కోకాపేటలోని నియోపోలిస్ భూముల నాల్గవ విడత వేలం ప్రక్రియ ముగిసింది. హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ) నియోపోలిస్‌లోని 15, 16, 17, 18, 19, 20 ప్లాట్‌లలోని భూములను నాలుగు విడతలుగా వేలం వేసింది. ఈ వేలం ద్వారా హెచ్ఎండీఏకు రూ.3,862 కోట్ల ఆదాయం సమకూరింది. నియోపోలిస్ స్థలాలకు అధిక డిమాండ్ ఉండటంతో వివిధ వ్యాపార, వాణిజ్య సంస్థలు పోటీపడి భూములను దక్కించుకున్నాయి.జరిగిన వేలంలో 1.98 ఎకరాల గోల్డెన్ మైల్ స్థలాన్ని సీఓఈయూఎస్ ఎడ్యుకేషన్ మేనేజ్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ ఎకరాకు రూ.77.75 కోట్ల చొప్పున సొంతం చేసుకుంది. నాలుగు విడతలుగా నిర్వహించిన ఈ వేలం పాటలో హెచ్ఎండీఏ గత సంవత్సరం కంటే 87 శాతం అధికంగా ఆదాయం ఆర్జించింది.

# ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటూ ఎమ్మెల్యే పాయం నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు డిసెంబర్ 5 (తొలి వార్త) :** మణుగూరు మండలంలో విస్తృతంగా స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం వేగంగా కొనసాగుతున్న తరుణంలో, పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు సర్పంచ్ అభ్యర్థులు వార్డ్ మెంబర్లు గెలుపు కొరకు ముమ్మరంగా ప్రచారాలు నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను ఓట్లు వేసి గెలిపించాలని మండలంలోని ప్రజలందరినీ కలిసి సర్పంచ్ అభ్యర్థులు గెలుపు కోసం ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే పాయం గుట్ట మల్లారం, ముత్యాలమ్మ నగర్, తోగ్గూడెం సహా పలు గ్రామాలలో ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకుని వారి సమస్యలను తెలుసుకున్నారు. గ్రామాభివృద్ధిని మరింత బలంగా ముందుకు తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ స్థానిక అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని ప్రజలకు సూచించారు.

**కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థులు:**

గుట్ట మల్లారం – కారం పూజిత ముత్యాలమ్మ నగర్ – కొమరం కృష్ణవేణి తోగ్గూడెం – మడకం కృష్ణ ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ గ్రామాల్లో బలమైన స్థానిక నాయకత్వం ఉంటేనే అభివృద్ధి పనులు వేగం పడతాయి. ప్రజలకు అన్ని పథకాలు పారదర్శకంగా చేరాలంటే కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించడం చాలా అవసరం.

**కాంగ్రెస్ గెలిస్తే గ్రామాలకు వచ్చే ప్రధాన ప్రయోజనాలు:**

రహదారులు, డ్రైనేజీలు, వీధిదీపాల మెరుగుదల

తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం రైతులకు సబ్సిడీలు మరియు సాగునీటి సదుపాయాల పెంపు

మహిళలకు వడ్డీ లేని రుణాలు

యువతకు స్థానిక ఉపాధి అవకాశాల పెరుగుదల

ఇంటింటి ప్రచారం – ప్రజల్లో మంచి స్పందన

కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కరపత్రాలను పంచుతూ ప్రతి ఇంటిని సందర్శించారు. అభ్యర్థుల అభివృద్ధి ప్రణాళికలను వివరించడంతో ప్రజల్లో సానుకూల స్పందన కనిపించింది.

**పాల్గొన్న ముఖ్య నాయకులు :** మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు: తరుణ్ రెడ్డి, మైనారిటీ అధ్యక్షులు: రహీం భాషా అలాగే సర్పంచ్ అభ్యర్థులు, వార్డు సభ్యుల అభ్యర్థులు, మహిళా నాయకులు, యువజన నాయకులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని ప్రచారాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్లారు.

# అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ల డ్రైవర్లను అదుపులోకి తీసుకున్న పోలీసులు



**వలిగొండ డిసెంబర్ 5(తొలి వార్త) :** యాదాద్రి భువన భువనగిరి జిల్లా వలిగొండ మండలం తేదీ 04.12.2025న సాయంత్రం 4:45 గంటలకు, నేను, వి.యుగేందర్, ఎస్సై ముసి నది నుండి ఇసుకను రవాణా చేస్తున్న కొంతమంది వ్యక్తులు, అందుబాటులో ఉన్న సిబ్బందితో కలిసి వెంటనే వేములకొండ గ్రామ శివార్లకు వెళ్లి చూడగా అక్కడ మేము ఒక ఐషర్ 380 ట్రాక్టర్‌ను, నంబర్ ప్లేట్లు లేని ఇసుక ట్రాలీని కనుగొన్నాము. పోలీసులను గమనించిన ట్రాక్టర్ డ్రైవర్ అక్కడి నుండి పారిపోవడానికి ప్రయత్నించాడు. అయితే, సాయంత్రం 6 గంటలకు పోలీసులు అతన్ని పట్టుకున్నారు. విచారణలో, డ్రైవర్ తన గుర్తింపును పులిపలుపుల శివ అంజయ్య, వయస్సు: 36 సంవత్సరాలు, కులం: గౌడ్, ఒక్కొరి: డ్రైవర్, గ్రామం: వేములకొండ గ్రామం, వలిగొండ మండలం అని వెల్లడించాడు. వేములకొండ గ్రామ శివార్లలోని ముసి నది నుండి ఇసుక దొంగతనం చేశానని, ఎటువంటి చెల్లుబాటు అయ్యే అనుమతి లేకుండా అక్రమంగా రవాణా చేస్తున్నానని, వలిగొండ మండల్లోని పేదలకు విక్రయించి ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నానని స్వచ్ఛందంగా ఒప్పుకున్నాడు. వెంటనే, నేను ఇద్దరు మధ్యవర్తుల సమక్షంలో నిందితుల ఒప్పుకోలు నివేదికను నమోదు చేసాను. ఒప్పుకోలు మరియు స్వాధీనం పంచనర్మను నమోదు చేసిన తర్వాత, ఇసుకతో నిండిన ట్రాక్టర్ మరియు ట్రైలర్‌ను పంచ్ చిట్‌లను సరిగ్గా అతికించాను. ఆపై నేను స్వాధీనం చేసుకున్న ఇసుకతో నిండిన ట్రాక్టర్‌ను నిందితులతో పాటు ట్రాలీతో సహా రాత్రి 11:15 గంటలకు పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చాను ఒప్పుకోలు మరియు స్వాధీనం పంచనామాలోని విషయాల ఆధారంగా క్రైమ్ నెంబర్ 367/2025 అండర్ సెక్షన్ 303 (2)223 బి.ఎన్.ఎస్ %డ% సెక్షన్ 21 (1) ఎం ఎం డి ఆర్ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ల డ్రైవర్లను అదుపులోకి తీసుకున్న పోలీసులు

**వలిగొండ డిసెంబర్ 5(తొలి వార్త) :** యాదాద్రి భువన భువనగిరి జిల్లా వలిగొండ మండలం తేదీ 04.12.2025న సాయంత్రం 4:45 గంటలకు, నేను, వి.యుగేందర్, ఎస్సై ముసి నది నుండి ఇసుకను రవాణా చేస్తున్న కొంతమంది వ్యక్తులు, అందుబాటులో ఉన్న సిబ్బందితో కలిసి వెంటనే వేములకొండ గ్రామ శివార్లకు వెళ్లి చూడగా అక్కడ మేము ఒక ఐషర్ 380 ట్రాక్టర్‌ను, నంబర్ ప్లేట్లు లేని ఇసుక ట్రాలీని కనుగొన్నాము. పోలీసులను గమనించిన ట్రాక్టర్ డ్రైవర్ అక్కడి నుండి పారిపోవడానికి ప్రయత్నించాడు. అయితే, సాయంత్రం 6 గంటలకు పోలీసులు అతన్ని పట్టుకున్నారు. విచారణలో, డ్రైవర్ తన గుర్తింపును పులిపలుపుల శివ అంజయ్య, వయస్సు: 36 సంవత్సరాలు, కులం: గౌడ్, ఒక్కొరి: డ్రైవర్, గ్రామం: వేములకొండ గ్రామం, వలిగొండ మండలం అని వెల్లడించాడు. వేములకొండ గ్రామ శివార్లలోని ముసి నది నుండి ఇసుక దొంగతనం చేశానని, ఎటువంటి చెల్లుబాటు అయ్యే అనుమతి లేకుండా అక్రమంగా రవాణా చేస్తున్నానని, వలిగొండ మండల్లోని పేదలకు విక్రయించి ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నానని స్వచ్ఛందంగా ఒప్పుకున్నాడు. వెంటనే, నేను ఇద్దరు మధ్యవర్తుల సమక్షంలో నిందితుల ఒప్పుకోలు నివేదికను నమోదు చేసాను. ఒప్పుకోలు మరియు స్వాధీనం పంచనర్మను నమోదు చేసిన తర్వాత, ఇసుకతో నిండిన ట్రాక్టర్ మరియు ట్రైలర్‌ను పంచ్ చిట్‌లను సరిగ్గా అతికించాను. ఆపై నేను స్వాధీనం చేసుకున్న ఇసుకతో నిండిన ట్రాక్టర్‌ను నిందితులతో పాటు ట్రాలీతో సహా రాత్రి 11:15 గంటలకు పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చాను ఒప్పుకోలు మరియు స్వాధీనం పంచనామాలోని విషయాల ఆధారంగా క్రైమ్ నెంబర్ 367/2025 అండర్ సెక్షన్ 303 (2)223 బి.ఎన్.ఎస్ సెక్షన్ 21 (1) ఎం ఎం డి ఆర్ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# తెప్పల చెరువు కింది భాగంలో కాలువ పూడ్చిన నిందితులపై చర్యలు తీసుకోవాలి

**ఏఎంసి వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి**





**చౌటుప్పల్,డిసెంబర్05 (తొలివార్త) :** చౌటుప్పల్ మండల పరిధి లక్కారం ఫీడర్ ఛానెల్ పేరుతో మల్కాపురం తెప్పల చెరువు నుండి గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి ఎలిమినేటి మాధవరెడ్డి హయాంలో తవ్విన వరద కాలువని తెప్పల చెరువు కింది భాగంలో(ఇండస్ట్రీయల్ పార్క్ ఏరియా)లో కాలువ పూడ్చివేసిన విషయం గురుంచి ఏఎంసి వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి ఇరిగేషన్ ఈఈ మనోహర్ ను కలిసి గతంలో ఉన్న విదంగా కాలువ ఉండాలని పూడ్చివేసిన వారిపై చట్ట పరమైన చెర్యలు తీసుకొని మళ్లి ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా చూడాలని కోరుతూ మల్కాపురం,కైతాపురం, లక్కారం,చౌటుప్పల్ లోని గొలుసు కట్టు చెరువులు మొత్తం ఈ వరద కాలువ ద్వారానే నిండిన సందర్భాలు ఉన్నాయి.ఇటీవల వచ్చిన వరద కాలువ ద్వారానే ప్రస్తుతం ఈ నాలుగు చెరువులు నిండు కుండా లాగా ప్రస్తుతం ఉన్న విషయం గుర్తు చూసుకొని,కాలువ పూడ్చిన నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలని కోరారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్ర సేన రెడ్డి,మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కొయ్యడ సైదులు గౌడ్,మునుగోడు నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కంచరకుంట్ల రామ్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు గోపన బోయిన మహేష్ యాదవ్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థి కిషోర్ శివరాం నాయక్ గెలిపించండి

**మాజీ సొసైటీ చైర్మన్ పోతురెడ్డి వెంకటేశ్వర రెడ్డి**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు డిసెంబర్ 5 (తొలి వార్త) :** బూర్గంపాడు మండలంలో జరుగుతున్న స్థానిక సంస్థ ఎన్నికలలో సారపాక పట్టణ కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కిషోర్ శివరాం నాయక్ గెలుపుకై ప్రసారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ,మాజీ సొసైటీ చైర్మన్ పోతు రెడ్డి వెంకటేశ్వర రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గెలిస్తేనే గ్రామాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయని సారపాక గ్రామంలో కాంగ్రెస్, టిడిపి, సిపిఐ ,సీపీఎం, గోనె దారుగా ఐటిసి యూనియన్ పార్టీలు బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గుగులోత్ కిషోర్ శివరాం నాయక్ కి మద్దతుగా ప్రసారంలో పాల్గొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు పెద్దపీట వేస్తోందన్నారు. ప్రతి ఒక్కరూ పార్టీని నెలకొల్పిన అభ్యర్థులకే ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మణికంఠ రెడ్డి, నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అక్రఅక్రమంగా పశువులు రవాణా చేస్తున్న వాహనం పట్టివేత

**డ్రైవర్ల పై కేసు నమోదు**



**చౌటుప్పల్,డిసెంబర్05 (తొలివార్త) :** చౌటుప్పల్‌లో అక్రమంగా పశువులు రవాణా చేస్తున్న వాహనాన్ని శుక్రవారం పోలీసులు చకచక్యంగా పట్టుకున్నారు.చౌటుప్పల్ సిఐ జి.మన్మధ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారి65 బొర్రలగూడెం సమీపంలో పోలీసు సిబ్బందితో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఎపి39 వీబీ1823 గల టాటా బొలేరో వాహనాన్ని తనిఖీ చేయగా అందులో (12) పశువులు ఉన్నాయి.అందులో 11ఆవులు,01 ఎద్దులు ఉన్నాయి.ఈ పశువులను తుని సంతలో కొనుగోలు చేసి హైదరాబాద్ లోని బహదూర్పుర తబేలాలకు తరలిస్తుండగా మార్గమధ్యంలో పట్టుకున్నామని తెలిపారు.విశాఖ జిల్లా పాయకరావుపేట మండలం తుని గ్రామానికి చెందిన నాగు(27),సురేంద్ర లపై ఎస్సై కే.ఉపేందర్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని సిఐ మన్మధ కుమార్ తెలిపారు.పట్టుబడిన పశువులను రాజపేట మండలంలోని చల్లూరు గోషాలకు తరలించామని సిఐ తెలిపారు.

# ఓటు నిజాయితీగా వేయాలని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ర్యాలీ నిర్వహించిన ఐకెపి అధికారులు




**ఆత్మకూర్ (యం)/ తొలి వార్త/ డిసెంబర్ 5 :** మండల కేంద్రంలో ఐకెపి సిబ్బంది ఓటును నిజాయితీగా వేయాలి ప్రలోభాలకి గురై ఓటును అమ్మవద్దు అందరు ఓటింగ్ లో పాల్గొని ప్రజాస్వామ్యానికి పునాదిగా నిలవాలి అడిషనల్ డి ఆర్ డివో కోట జంగా రెడ్డి మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఓటర్ అవగాహణ ర్యాలీ,మానవహారం, ఓటర్ ప్రతిజ్ఞ మండల కేంద్రంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలేక్టర్, డి ఆర్ డి వో ల ఆదేశానూసారం మహిళ సంఘాల సభ్యులతో మండల మహిళ సమాఖ్య కార్యాలయం నుండి గ్రామ పంచాయతీ ప్రధాన కూడలి వరకు ఓటర్ అవగాహణ ర్యాలీని నిర్వహించి, మానవహారం ఏర్పాటు చేసి,ఓటర్ ప్రతిజ్ఞ చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన యాదాద్రి భువనగిరి జిల్లా అడిషనల్ డి ఆర్ డి వో కోట జంగా రెడ్డి మాట్లాడుతూ ప్రతి మహిళ నిజాయితీగా ఎటువంటి ప్రలోభాలకి గురి కాకుండా ఓటింగ్ లో పాల్గొని ప్రజాస్వామ్యానికి పునాదిగా నిలవాలని అన్నారు.కార్యక్రమంలో మండల తహసీల్దార్ లావణ్య, ఎంపిడివో రాములు నాయక్,ఆర్ ఐ మల్లిఖార్జున రావ్, జిల్లా సమాఖ్య కార్యదర్శి రచ్చ పల్లవి,మండల ఏపీయం గోదాసు నర్సింహ్మా, సీసీ లు అన్నారపు హరిబాబు, జెటంగి కొమురయ్య మండల సమాఖ్య కార్యదర్శి గండు మాధవి,సి వో నల్ల చంద్ర స్వామి,అకౌంటెంట్ యాస మానస,వివోఏ లు మోలుగురి శిరీష, పాశం శ్యామల, తవిటి స్వప్న, వేముల నర్సింహ్మా, కడారి నిర్మల, కొరకొప్పుల సుధాకర్, కే మౌనిక,మర్యాల నాగభూషణం,తీగల భాగ్యలక్ష్మి,ఏనుగు మహేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

# నవజాత ఆడ శిశువు మృతదేహం లభ్యం

**భువనగిరి రూరల్ డిసెంబర్ 5 (తొలి వార్త) :** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి రూరల్ తేదీ 4-12-25 నాడు సాయంత్రం సుమారు 6 గంటల సమయంలో జగదేవ్పూర్ రోడ్ నందు గల ఇంక్రెడిబుల్ ఇండియా వెంచర్లో ఒక గుర్తు తెలియని సుమారు మూడు నుంచి నాలుగు రోజుల వయసు గల ఆడ శిశువు మృతదేహాన్ని గుర్తించడం జరిగింది. ఇట్టికేసు దర్యాప్తులో భాగంగా ఏరియా హాస్పిటల్ నందు రికార్డులను పరిశీలించగా గగనం వసుంధర నాగిళ్ల సురేష్ ఆరూర్ గ్రామదం వలిగొండ మండలం చికిత్స నిమిత్తం భువనగిరి ఏరియా హాస్పిటల్ కు తేదీ 27-11-25 రోజున వెళ్లగా వసుంధర యొక్క గర్భంలోని శిశువుకు హార్ట్ బీట్ లేనందున గర్భంలోనే శిశువు మరణించడం వలన డెలివరీ చేసి అట్టి శిశువును భర్త నాగిళ్ళ సురేష్ కు అప్పగించడం జరిగింది. ఇట్టి మరణించిన శిశువును తండ్రి నాగిళ్ల సురేష్ జగదేవ్పూర్ రోడ్ నందు గల ఇన్క్రెడిబుల్ ఇండియా వెంచర్ నందు వదిలివేసి వెళ్లడం జరిగింది. ఇట్టి సంఘటనలో ఎలాంటి లింగనిర్ధారణ పరీక్షలు జరగలేదు అని విచారణలో తెలిసింది. తదుపరి చర్యల నిమిత్తం కేసును దర్యాప్తు చేయడం జరుగుతుంది.

తొలివార్త
RNI : TGTEL/25/A0357
శనివారం 06 - 12 - 2025

# తిరుపతి కేంద్రంగా రైల్వే డివిజన్ ఏర్పాటు చేయండి

**రైల్వేమంత్రికి వినతి**

**ప్రతి ఏటా రూ.250 కోట్ల ఆదాయం**

**రాయలసీమకు దూరంగా ప్రధాన కార్యాలయం**



రాష్ట్రంలోని బాలాజీ రైల్వే డివిజన్ దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉంది. ప్రజల అవసరాల దృష్ట్యా దీనిని తిరుపతి కేంద్రంగా ఏర్పాటు చేయాలని నాయకులు డిమాండ చేస్తున్నారు. తాజాగా టీడీపీ ప్రజాప్రతినిధుల నేతృత్వంలో బాలాజీ రైల్వే డివిజన్ సాధన సమితి సభ్యులు రైల్వే మంత్రి అశ్వినీవైష్ణవ్‌ను కలిసి తిరుపతి కేంద్రంగా ఏర్పాటు చేయాలని కోరారు. పౌరవిమానయానశాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు, టీడీపీ పార్లమెంటరీ పార్టీనాయకుడు లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎంపీలు దగ్గుమళ్ల ప్రసాదరావుల నేతృత్వంలో డివిజన్ సాధన సమితి సభ్యులు గురువారం పార్లమెంటు భవన్‌లో రైల్వేమంత్రిని కలిసి వినతిపత్రం సమర్పించారు.ప్రతి ఏటా రూ.250 కోట్ల ఆదాయం: దేశంలోనే అత్యంత రద్దీ పుణ్యక్షేత్రాలలో తిరుపతి ఒకటి. ప్రతి ఏటా రూ.250 కోట్ల ఆదాయాన్ని ఆర్జిస్తోంది. దక్షిణ కోస్తా రైల్వేజోన్‌లో అత్యధిక ఆదాయం ఆర్జిస్తున్న మూడో స్టేషన్‌గా ఈ ప్రాంతం నిలిచింది. కానీ ప్రస్తుతం ఉన్న జ్యూరిస్‌డిక్షనల్ ఎలైన్‌మెంట్ ఇక్కడ ప్రధాన సమస్యగా మారింది. దీని కారణంగా ఈ ప్రాంత రైల్వే అవసరాలు తీర్చడంలో చాలా చిక్కులు ఎదురవుతున్నాయి. రైల్వే డివిజన్‌ను ఇక్కడ ఏర్పాటు చేయడం వల్ల సమస్యలు తగ్గుముఖం పడతాయని అనుకుంటున్నారు.

**తిరుపతికి డివిజనల్ కార్యాలయం:** దక్షిణ కోస్తా రైల్వేజోన్ ప్రధాన కార్యాలయాన్ని విశాఖపట్నంలో ఏర్పాటుచేయనున్నారు. ఇది రాయలసీమకు దూరంగా ఉంది. మరోవైపు విజయవాడ, గుంటూరు డివిజనల్ కార్యాలయాలు అమరావతి ప్రాంతంలో ఉన్నాయి. ఈ నేపథ్యంలో డివిజనల్ ప్రధాన కార్యాలయం దక్షిణ రాయలసీమలోని తిరుపతి ప్రాంతానికి లేకుండా పోతోంది. అందుకే తిరుపతి కేంద్రంగా బాలాజీ డివిజన్‌ను ఏర్పాటు చేయడం న్యాయబద్ధంగా ఉంటుందని భావిస్తున్నారు.

**బాలాజీ రైల్వే డివిజన్ ఏర్పాట్లు:** దీనివల్ల ఈ ప్రాంత అవసరాలకు తగ్గట్టుగా వేగంగా నిర్ణయాలు తీసుకోడానికి వీలవుతుంది. కేంద్రమంత్రికి సమర్పించిన వినతిపత్రంలో తిరుపతి-ఒంగోలు, తిరుపతి-కాట్పాడి, పాకాల-ధర్మవరం, రేణిగుంట-ఎర్రగుంట్ల, ఎర్రగుంట్ల-నంద్యాల, శ్రీకాళహస్తి-నడికుడి, ఓబుళవారిపల్లె-కృష్ణపట్నం, కడప-బెంగుళూరుల మధ్య 1,550 కిలోమీటర్ల దూరం ఉన్న సెక్షన్లతో తిరుపతి డివిజన్‌ను ఏర్పాటుచేయాలని వారు కోరారు.

**గతంలో ఈ విషయంపై నేతల చర్చలు:** బాలాజీ రైల్వే డివిజన్ గురించి పలు పార్టీ నేతలు సమావేశమై చర్చించుకున్నారు. ఈ నేపథ్యంలోనే దీనిపై బాలాజీ రైల్వే డివిజన్ సాధన సభను నిర్వహించారు. తిరుమల శ్రీవారి పాదాల చెంత బాలాజీ రైల్వే డివిజన్ ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ విషయంలో రాయలసీమ ప్రాంత ప్రజలందరూ పార్టీలకు అతీతంగా భాగస్వాములు కావాలని బీజేపీ నేతలు విజ్ఞప్తి చేశారు. దీనికి కుప్పాల గిరిధర్ అధ్యక్షత వహించారు. దీంట్లో నగర కూటమి నేతలు, ప్రముఖులు, వివిధ కార్మిక ఆటో సంఘాల నాయకులు, ప్రజలు మమేకమై ఆదివారం ఈ సభను ఏర్పాటు చేశారు.

**ప్రాంతాలకు అతీతంగా బాలాజీ రైల్వే డివిజన్:** ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నేతలు మాట్లాడుతూ రాజకీయ పార్టీలకు అతీతంగా బాలాజీ రైల్వే డివిజన్ సాధన కోసం కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రాంతాలకు అతీతంగా బాలాజీ రైల్వే డివిజన్ ఏర్పాటుకు నగర ప్రజలందరూ సంపూర్ణ మద్దతు ప్రకటించాలని కోరారు. సోషల్ మీడియా వేదికగా ఈ అంశంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తమ అభిప్రాయాలను తెలియజేయాలన్నారు.

# నవంబరులో 67 శాతం లోటు వర్షపాతం

**గత వారం రోజుల్లో రాష్ట్రంలో అధిక వర్షపాతం**

**రాష్ట్రంలో పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వానలు**



రాష్ట్రంలో నవంబరు నెలలో 67 శాతం లోటు వర్షపాతం నమోదైంది. కోస్తా జిల్లాల్లో తూర్పుగోదావరి, రాయలసీమ, నంద్యాలలో మాత్రమే సాధారణ వర్షపాతం నమోదైంది. అల్లూరి సీతారామరాజు, డా.బీఆర్ అంబేడ్కర్ కోనసీమ, ఏలూరు, గుంటూరు, కృష్ణా, పల్నాడు, పార్వతీపురం మన్యం, ప్రకాశం, శ్రీకాకుళం, విశాఖ జిల్లాల్లో 90 శాతానికి పైగా లోటు వర్షపాతం నెలకొంది. రాష్ట్ర వ్యాప్తంగా గత నెలలో 98.8 మిల్లీమీటర్లకు 32.8 మి.మీ.వర్షం మాత్రమే కురిసింది. అయితే గత వారం రోజుల్లో రాష్ట్రంలో అత్యధిక వర్షపాతం నమోదైంది. ఈనెలలో గురువారం వరకు రాష్ట్రంలో సగటున 3.2 మి.మీ. వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, 25.7 వర్షం కురిసింది. తిరుపతి జిల్లాలో 28.3 మిల్లీమీటర్లకు గాను 178.7 మిల్లీమీటర్ల, నెల్లూరు 15.9 మి.మీ. గాను 142.7 మి.మీ. వర్షం కురిసింది.నేడు ప్రకాశం, శ్రీసత్యసాయి, వైఎస్సార్ కడప, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురవనున్నాయి. మిగిలిన జిల్లాల్లో తేలికపాటి వానలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. నిన్న తిరుపతి, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాల్లో కొన్ని చోట్ల ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. సాయంత్రం 6 గంటల వరకు అధికంగా తిరుపతి జిల్లాలోని చిట్టమూరులో 88.7, చింతవరంలో 83.5, నెల్లూరు జిల్లా పాలూరులో 61 మి.మీ. వర్షపాతం నమోదైంది.

**నెల్లూరు నగరంలో ప్రధాన రోడ్లన్నీ జలమయం:** దిత్వా తుపాను బలహీనపడి వాయుగుండంగా కొనసాగుత కారణంగా శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో భారీ వర్షం కురిసింది. దీంతో నెల్లూరు నగరంలోని లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. నెల్లూరు రూరల్, వెంకటాచలం పరిధిలో చెరువులు నిండాయి. దాంతో నేషనల్ హైవే పైకి వరద నీరు చేరింది. నెల్లూరులోని పలు కాలనీల్లోకి ముంపు నీరు చేరింది. నెల్లూరు-జొన్నవాడ మార్గంలో పొట్టేపాలెం కలుజు మట్టికట్ట దెబ్బ తినడంతో వాహనాలు పెద్ద ఎత్తున నిలిచిపోయాయి.

**కాలువల్లో పడి ఒకరి మృతి, మరొకరు గల్లంతు:** కలుజు వద్ద ప్రమాదవశాత్తు నీటిలో పడి షేక్ మెహ్రాజ్ మస్తాన్ మృతి చెందారు. నెల్లూరు గ్రామీణం కొండ్లపూడి సమీపంలో నెల్లూరు కాలువలో పడి రవి అనే మరో వ్యక్తి గల్లంతు అయ్యారు.అత్యధికంగా నెల్లూరు రూరల్‌లో 8.8 సెం.మీ., నెల్లూరు అర్బన్‌లో 8.3 సెం.మీ., కోవూరులో 6.7 సెం.మీ. వర్షపాతం నమోదైంది. ఇదిలా ఉండగా మరోవైపు 3 రోజులుగా తిరుపతి జిల్లాలో కురుస్తున్న వర్షానికి సుమారు 5,000 హెక్టార్లలో పంటలు నీట మునిగాయి. గూడూరు మండలంలో 21 సెం.మీ. వర్షపాతం నమోదైంది. తీర మండలాల్లోను కూడా వర్షం కురిసింది. నగరంలో రెట్టింపైన అవస్థలు: నెల్లూరు జిల్లాను భారీ వర్షాలు అతలాకుతలం చేశాయి. దిత్వా తుపాను ప్రభావంతో గత 5 రోజులుగా కురుస్తున్న వానలు బుధ, గురువారాల్లో తీవ్ర రూపం దాల్చాయి. ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎక్కడికక్కడ నీరు నిలిచిపోవడంతో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. ఖాళీ స్థలాలు సైతం తటాకాలను తలపించాయి. నెల్లూరు రూరల్, అర్బన్, పొదలకూరు, మనుబోలు, కోవూరు, వెంకటాచలం, ముత్తుకూరు, కొండాపురం మండలాల్లో అత్యధిక వర్షపాతం నమోదైంది. వర్షాల ప్రభావంతో ప్రధానంగా నెల్లూరు నగరంలో దయనీయ పరిస్థితులు నెలకొన్నాయి.

# నాకే ఓటెయ్యండి అన్నా.. సోషల్ మీడియాలోనూ జోరుగా ప్రచారం

**సోషల్ మీడియాను ప్రచార అస్త్రంగా మార్చుకుంటున్న అభ్యర్థులు**

**ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్ వంటి వాటిని ఆసరాగా చేసుకుంటున్న తీరు**

**సర్పంచ్, వార్డు సభ్యుడిగా ఎన్నికల్లో విజయతీరాలను చేరేందుకు వ్యూహాలు**




తెలంగాణలోని పల్లెల్లో ఎన్నికల ప్రచారం ఇప్పుడిప్పుడే జోరందుకుంటోంది. ముఖ్యంగా సోషల్ మీడియాను వినియోగించుకుంటూ అభ్యర్థులు ముందుకు సాగుతున్నారు. గ్రామాలు, వార్డుల వారీగా ఎవరికి వారు సమూహాలను ఏర్పాటు చేసుకుని ప్రచారాన్ని ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. మొదటి, రెండో విడతల నామినేషన్ల ప్రక్రియ పూర్తి కాగా ప్రస్తుతం 3వ విడత కొనసాగుతోంది.

**కొత్తగా వాట్సాప్ గ్రూప్‌ల క్రియేట్ :** ఇప్పటికే 1, 2 విడతల్లో ఏ గ్రామంలో ఎవరు పోటీ చేస్తున్నారనేది తెలవడంతో వారంతా వాట్సాప్ గ్రూప్‌లు, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి వాటిని ఆసరాగా చేసుకుంటున్నారు. ప్రత్యేక ఆకృతులను రూపొందించి ఓటర్లను ఆకట్టుకునేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. సర్పంచి, వార్డు సభ్యుడిగా ఎన్నికల్లో విజయ తీరాలను చేరేందుకు అనేక వ్యూహాలు రచిస్తున్నారు. సర్పంచ్, వార్డు సభ్యుడిగా పోటీ చేసే అభ్యర్థులు కొత్తగా వాట్సాప్ గ్రూపులను పోటాపోటీగా క్రియేట్ చేస్తున్నారు. పోలింగ్‌కు 48 గంటల ముందు ప్రచార కార్యక్రమాలను నిలిపివేసే ప్రక్రియ ఉన్నప్పటికి సోషల్ మీడియాలో అది ఆగేలా కనబడటం లేదు.

**సమయం ఆదా ఆయ్యేలా :** సర్పంచ్, వార్డు అభ్యర్థులు తక్కువ సమయంలోనే ఎక్కువ మంది ప్రజలకు చేరువయ్యేలా, వారిని ప్రసన్నం చేసుకునే ప్రణాళికతో ముందడుగు వేస్తున్నారు. చాలా వరకు గ్రామాల్లో, మండల కేంద్రాల్లో యువత, ప్రజలు వివిధ పనులు, ఉద్యోగరీత్యా ఉదయం వెళ్లి సాయంత్రం లేదంటే రాత్రి సమయాల్లో తిరిగి ఇళ్లకు వస్తున్నారు. దీంతో వారిని ప్రత్యక్షంగా కలవలేని పరిస్థితి ఉండదు. ఈ తరుణంలో చాలా మంది అభ్యర్థులు తమకు అనుకూలంగా ఉన్న వారిని వాట్సాప్ గ్రూప్‌ల్లో చేర్చి ప్రచారాలను చేపడుతున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా వీడియో పాటలను కూడా జోడిస్తున్నారు. తమకు కేటాయించే గుర్తులను జనాలు గుర్తుంచుకునేలా వాటిని ప్రత్యేకంగా తయారు చేయించేందుకు సన్నద్ధం అవుతున్నారు.

**అత్యధికం ఇక్కడే :** స్థానిక సంస్థల ఎన్నికల రెండో దశలో అత్యధికంగా నల్గొండ జిల్లాలో 282 సర్పంచి పదవులకు 2,116 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారు. సూర్యాపేట జిల్లాలో 181 స్థానాలకు 1447, సిద్దిపేటలో 182 స్థానాలకు 1,367 మంది పోటీపడుతున్నారు. ఈ జిల్లాల్లో సర్పంచి పదవులకు సగటున 7.5 నుంచి 7.9 మంది పోటీపడతుండటం గమనార్హం. కామారెడ్డి జిల్లాలో 197 పంచాయతీలుండగా 1,025 మంది పోటీ చేస్తున్నారు. ఖమ్మంలో 183కు 1,055 మంది మహబూబాబాద్ 158-1,118, నాగర్‌కర్నూల్ 151-1,042, మెదక్ 149-1,007, నిజామాబాద్ 196-1,178, రంగారెడ్డి 178-1,114, సంగారెడ్డి 243-1,444, వికారాబాద్ జిల్లాలో 175 స్థానాలకు 1,113 నామినేషన్లు దాఖలయ్యాయి.

**నేటితో ముగియనున్న మూడో విడత నామినేషన్లు :** మూడో విడత పంచాయతీ ఎన్నికల నామినేషన్ల దాఖలు గడువు శుక్రవారం (5వ తేదీ)తో ముగియనున్నాయి. ఈ నెల 3వ తేదీన ప్రారంభమైన మూడో విడత నామినేషన్ల స్వీకరణ గురువారం రెండో రోజు కొనసాగింది. 6వ తేదీన నామినేషన్ల పరిశీలన ఉండనుంది. 7, 8 తేదీల్లో ఫిర్యాదుల స్వీకరణ 9వ తేదీ నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువుగా నిర్ణయించారు. అదే రోజు పోరులో నిలిచే అభ్యర్థులను ప్రకటిస్తారు. మూడో దశకు ఈ నెల 17న పోలింగ్ నిర్వహిస్తారు. ప్రధాన రాజకీయ పార్టీల మద్దతుదారులు ఇప్పటికే గెలిచేందుకు చేయాల్సిన అన్ని ప్రయత్నాలను చేస్తున్నారు.

# రసవత్తరంగా పల్లె రాజకీయం

**సర్పంచ్ పీఠం కోసం అభ్యర్థుల నానా పాట్లు!**

**పంచాయతీ ఎన్నికల వేళ రసవత్తరంగా రాజకీయం**

**సర్పంచ్ పీఠం దక్కించుకునేందుకు అభ్యర్థుల పాట్లు**

**ఏకగ్రీవం వైపే ఆసక్తి కనబరుస్తున్న గ్రామాలు**

**ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించిన వారిపై కేసు నమోదు**




పంచాయతీ ఎన్నికల వేళ గ్రామాల్లో రాజకీయం రసవత్తరంగా మారుతోంది. కొత్త విషయాలు వెలుగు చూస్తున్నాయి. సర్పంచి ఎన్నికల కోసం కొన్ని గ్రామాల్లో సొంత వారి మధ్య భిన్నాభిప్రాయాలు వస్తుంటే మరికొటందరు నీకిది , నాకది అంటూ ఐక్యమత్యంగా నడుచుకుంటున్నారు. మరికొన్నిచోట్ల విదేశాల నుంచి వచ్చి మరీ గ్రామాభివృద్ధి తోడ్పడాలని కొందరు ప్రయత్నిస్తున్నారు.ఇ ద్దరి సిద్ధాంతాలు వేరంటూ ఓ చోట తండ్రిపైనే కుమారుడు పోటీ చేస్తున్నాడు. మరో చోట సర్పంచ్‌గా తల్లి, వార్డుసభ్యునిగా కుమారుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇంకో గ్రామంలో ఎన్నికల కోడ్ ఉల్లంఘించారంటూ సర్పంచ్ అభ్యర్థులు సహా 63 మందిపై కేసులు నమోదయ్యాయి.గ్రామాల్లో పంచాయతీ ఎన్నికల సందడి నెలకొంది. ఓ వైపు మూడో విడతకు నామినేషన్లు మొదలయ్యాయి. మరో వైపు అనేక గ్రామాల్లో ఏకగ్రీవాలు కొనసాగుతున్నాయి. ఎన్నికల వేళ అభ్యర్థుల తీరుతో స్థానిక పోరు చూపరులకు ఆసక్తికరంగా మారుతోంది. మెదక్ జిల్లా రామాయంపేట మండలం ఝాన్సీలింగాపూర్‌లో సర్పంచ్ అభ్యర్థులుగా తండ్రి, కుమారుడు తలపడుతున్నారు. తండ్రి రామకిష్టయ్య సిద్ధాంతాలు, తన విధానాలు వేరంటు కుమారుడు వెంకటేశ్ పోటీకి సై అంటున్నాడు. 1563 మంది ఓటర్లున్న గ్రామంలో మొత్తం పది మంది సర్పంచ్ అభ్యర్థులుగా నామినేషన్లు వేశారు.సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండలం చెట్ల నర్సంపల్లి గ్రామ ప్రజలు ఆదర్శంగా నిలిచారు. ఏ విధమైన ప్రలోభాలకు లొంగకుండా ఎన్నికను ఏకగ్రీవం చేసుకున్నారు. ఏకగ్రీవమే మేలనుకున్నారు. ఎలాంటి మనస్పరాలకు చోటు ఇవ్వలేదు. అయితే ఇక్కడ ఆ గ్రామస్థులంతా తల్లిని సర్పంచ్‌ని చేశారు. కుమారుడిని వార్డు సభ్యుడిగా ఎన్నుకోవడం మరో విశేషంగా నిలిచింది.

**ఇద్దరు భార్యలతో నామినేషన్ :** సిద్దిపేట జిల్లా అక్బర్‌పేట - భూంపల్లి మండలం జంగపల్లిలిలో గ్రామస్థుల తీర్మానం మేరకు ఓ వ్యక్తి తన ఇద్దరు భార్యలతో నామినేషన్ వేయించారు. నవంబర్ 30న మొదటి భార్యతో సర్పంచ్ పదవికి నామినేషన్ వేయించారు. పొరపాట్లుంటే తొలగిస్తారనే అనుమానంతో రెండో భార్యతోనూ నామపత్రాన్ని దాఖలు చేయించారు. గ్రామంలో నుంచి ఇతరులెవరూ పోటీకి దిగలేదు. ఈనెల 6న ఇద్దరు భార్యలలో ఒకరి నామినేషన్ ఉపసంహరించుకోనున్నారు. తద్వారా సర్పంచ్‌తో పాటు 10 మంది వార్డు సభ్యులు ఏకగ్రీవం కానున్నారు.

**ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తే :** సిద్దిపేట జిల్లా అక్బర్-భూంపల్లి మండలం తాళ్లపల్లిలో ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన 63 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. సర్పంచ్ పదవికి ఐదుగురు అభ్యర్థులు పోటీచేస్తున్నారు. అయితే ఆ గ్రామంలో కొత్తగా నిర్మిస్తున్న పెద్దమ్మ గుడి వద్ద కొందరు రహస్యంగా సమావేశమయ్యారు. గుడి నిర్మాణానికి ఎక్కువ డబ్బులిచ్చే అభ్యర్థికే కులస్థులంతా ఓటేయాలని చర్చలు జరుపుతున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. కోడ్ అమలులో ఉండగా అనుమతి లేకుండా సమావేశం జరపడం సరికాదు. దానికితోడు ఓట్ల కోసం డబ్బులివ్వాలని డిమాండ్ చేయడం ఉల్లంఘనల కిందకు వస్తాయని పోలిసులు అన్నారు. దాంతో వారు ఐదుగురు సర్పంచ్ అభ్యర్థులు, ఇద్దరు కుల సంఘ నాయకులు సహా 56 మంది గ్రామస్థులపై కేసు నమోదు చేశారు.

# ఐబొమ్మ రవికి జాబ్ ఆఫర్ ఇచ్చారనే వార్తలపై సైబర్ క్రైమ్ డీసీపీ స్పందన

**ఐబొమ్మ రవికి జాబ్ ఆఫర్ చేశారంటూ ప్రచారం**

**ఆ వార్తల్లో నిజంలేదన్న సైబర్ క్రైమ్ డీసీపీ**

**రవిలో ఏమాత్రం పశ్చాత్తాపం లేదని వెల్లడి**




ఐబొమ్మ వెబ్‌సైట్ నిర్వాహకుడు రవికి పోలీసులు ఉద్యోగం ఆఫర్ చేశారంటూ వస్తున్న వార్తలను సైబర్ క్రైమ్ పోలీసులు ఖండించారు. ఈ ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని సైబర్ క్రైమ్ డీసీపీ అరవింద్ బాబు స్పష్టం చేశారు. ఇటీవల రవిని విచారించినప్పుడు అతనికి జాబ్ ఆఫర్ చేశారని, దాన్ని అతను తిరస్కరించాడని వచ్చిన కథనాలను ఆయన కొట్టిపారేశారు.ఈ కేసు విచారణ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఎనిమిది రోజుల కస్టడీలో రవి చాలా తక్కువ ప్రశ్నలకే సమాధానం ఇచ్చాడని, అతనిలో తప్పు చేశానన్న పశ్చాత్తాపం ఏమాత్రం కనిపించలేదని తెలిపారు. అంతేకాకుండా, రవి మూడు బెట్టింగ్ యాప్‌లను కూడా ప్రమోట్ చేసినట్టు తమ విచారణలో తేలిందని అరవింద్ బాబు వెల్లడించారు. ఈ కేసుకు సంబంధించిన ఆర్థిక లావాదేవీలపై ఇంకా లోతుగా దర్యాప్తు చేయాల్సి ఉందని ఆయన వివరించారు.తెలుగు సినిమాలను పైరసీ చేస్తూ ఐబొమ్మ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తున్న కేసులో పోలీసులు రవిని అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం రిమాండ్‌లో ఉన్న అతను బెయిల్ కోసం ప్రయత్నిస్తున్నాడు. ఒకవేళ అతనికి బెయిల్ మంజూరైనా, మళ్లీ ఐబొమ్మను ప్రారంభించకుండా నిరోధించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని పోలీసులు తెలిపారు.ø

# మాది శాంతి మార్గమన్న మోదీ

**ఉక్రెయిన్ యుద్ధానికి పరిష్కారం దిశగా అడుగులు వేస్తున్నామన్న పుతిన్**

**ఉక్రెయిన్ యుద్ధానికి శాంతియుత పరిష్కారంపై పుతిన్ కీలక ప్రకటన**

**శాంతి ప్రతిపాదన వివరాలను భారత్‌తో పంచుకున్న రష్యా**

**చర్చలు, దౌత్య మార్గాలకే మా మద్దతు అని స్పష్టం చేసిన ప్రధాని మోదీ**

**పశ్చిమ దేశాల ఆంక్షల నడుమ బలపడుతున్న భారత్-రష్యా బంధం**



ఉక్రెయిన్‌లో 'శాంతియుత పరిష్కారం' కోసం రష్యా కృషి చేస్తోందని, అందుకు సంబంధించిన ప్రతిపాదన వివరాలను భారత్‌తో పంచుకున్నామని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తెలిపారు. ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీతో జరిగిన సమావేశం అనంతరం ఇరువురు నేతలు సంయుక్త ప్రకటన చేశారు. సైనిక ఘర్షణ కాకుండా చర్చలు, దౌత్య మార్గాల ద్వారానే సమస్యకు పరిష్కారం లభించాలని భారత్ కోరుకుంటున్నట్లు ప్రధాని మోదీ ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో పుతిన్, మోదీ భేటీ అయ్యారు. రెండు రోజుల పర్యటన కోసం గురువారమే భారత్‌కు చేరుకున్న పుతిన్‌కు ప్రధాని మోదీ ఆత్మీయ ఆలింగనంతో ఘనస్వాగతం పలికారు. పుతిన్ తన ప్రత్యేక సాయుధ కారు 'ఆరస్ సెనెట్'ను కాదని, ప్రధాని మోదీ వ్యక్తిగత వాహనంలో ప్రయాణించడం వారి మధ్య ఉన్న బలమైన స్నేహబంధానికి నిదర్శనమని విశ్లేషకులు చెబుతున్నారు.ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో పశ్చిమ దేశాలు ఈ పర్యటనను నిశితంగా గమనిస్తున్నాయి. భారత్ రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకోవడంపై అమెరికా వంటి దేశాలు ఆంక్షలు విధిస్తున్నా, భారత్ తన వాణిజ్యాన్ని కొనసాగిస్తోంది. అమెరికా కూడా తమ దేశం నుంచి అణు ఇంధనాన్ని కొనుగోలు చేస్తోందని పుతిన్ గుర్తుచేశారు. "వారు మా నుంచి ఇంధనం కొనగలిగినప్పుడు, భారత్ ఎందుకు కొనకూడదు?" అని ఆయన ప్రశ్నించారు.ఈ పర్యటనలో భాగంగా రక్షణ సంబంధాలను బలోపేతం చేయడం, బయటి ఒత్తిళ్ల నుంచి ఇరు దేశాల వాణిజ్యాన్ని కాపాడుకోవడం, స్మాల్ మాడ్యులర్ రియాక్టర్ల రంగంలో సహకారం వంటి అంశాలపై ప్రధానంగా దృష్టి సారించినట్లు తెలుస్తోంది.

# రేవంత్ రెడ్డి ఆదేశిస్తే రాజీనామాకు సిద్ధం

**దానం నాగేందర్**

**ఎన్నికల్లో పోటీ చేయడం, పోరాడటం తనకు కొత్త కాదని వ్యాఖ్య**

**ఎమ్మెల్యేల అనర్హత కేసు సుప్రీంకోర్టులో కొనసాగుతోందని వెల్లడి**

**మరో పదేళ్లు రేవంత్ సీఎంగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమన్న దానం**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశిస్తే తాను ఎమ్మెల్యే పదవికి తక్షణమే రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉన్నానని ఎమ్మెల్యే దానం నాగేందర్ సంచలన ప్రకటన చేశారు. పార్టీ ఫిరాయింపుల ఫిర్యాదుపై సమాధానం ఇచ్చేందుకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను మరింత గడువు కోరిన కొన్ని రోజులకే ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.ఈ సందర్భంగా దానం నాగేందర్ మాట్లాడుతూ.. ఎన్నికల్లో పోటీ చేయడం, పోరాడటం తనకు కొత్తేమీ కాదని అన్నారు. తాను ఇప్పటివరకు 11 సార్లు ఎన్నికల బరిలో నిలిచానని గుర్తుచేశారు. ఎమ్మెల్యేల అనర్హత కేసుపై ప్రస్తుతం సుప్రీంకోర్టులో వాదనలు కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు.రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే మరో పదేళ్ల పాటు రేవంత్ రెడ్డే ముఖ్యమంత్రిగా కొనసాగాలని దానం నాగేందర్ ఆకాంక్షించారు. ఆయన నాయకత్వంలోనే రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందని అభిప్రాయపడ్డారు.

# రోజూ రాత్రి పూట నిద్రకు ముందు గ్లాస్ పసుపు పాలను తాగండి.. చెప్పలేనన్ని లాభాలు కలుగుతాయి..!



పసుపును మనం నిత్యం వంటల్లో వేస్తూనే ఉంటాం. దీన్ని ఎంతో కాలంగా మనం వంటి ఇంటి పదార్థంగానే కాక ఔషధంగా కూడా ఉపయోగిస్తున్నాం. గాయాలు అయినప్పుడు ఎక్కువగా పసుపు రాస్తుంటారు. పసుపును మనం నిత్యం వంటల్లో వేస్తూనే ఉంటాం. దీన్ని ఎంతో కాలంగా మనం వంటి ఇంటి పదార్థంగానే కాక ఔషధంగా కూడా ఉపయోగిస్తున్నాం. గాయాలు అయినప్పుడు ఎక్కువగా పసుపు రాస్తుంటారు. దీంతో యాంటీ సెప్టిక్‌లా పనిచేస్తుంది. గాయం త్వరగా మానడమే కాకుండా, ఇన్‌ఫెక్షన్ అవకుండా అడ్డుకుంటుంది. ఇదే కాకుండా పసుపుతో ఇంకా ఎన్నో లాభాలు కలుగుతాయి. అలాగే పాలను కూడా చాలా మంది రోజూ తాగుతూనే ఉంటారు. అయితే రాత్రి పూట పాలలో పసుపును కలిపి తాగితే ఎన్నో లాభాలను పొందవచ్చని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. పసుపు కలిపిన పాలనే గోల్డెన్ మిల్క్ అని కూడా పిలుస్తారు. ఈ మిశ్రమం పలు వ్యాధులనుతగ్గించడంలో అద్భుతంగా పనిచేస్తుంది. రాత్రి పూట ఈ పాలను తాగడం వల్ల అనేక వ్యాధులనునయం చేసుకోవడంతోపాటుపలుఆరోగ్య ప్రయోజనాలు కూడా కలుగుతాయి.

**వాపులు, నొప్పులు..**

పసుపు పాలలో శక్తివంతమైన యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. అందువల్ల ఈ పాలను సేవిస్తే కణజాల స్థాయిలో వాపులు తగ్గిపోతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. నొప్పులు, వాపుల నుంచి ఉపశమనం లభిస్తుంది. పసుపు పాలను తాగడం వల్ల శరీరంలో అంతర్గతంగా ఏర్పడే వాపులు సైతం తగ్గిపోతాయి. దీంతో గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. పసుపులో అనేక యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో కణాలకు జరిగే నష్టం నివారించబడతుంది. చర్మ కణాలు ఆరోగ్యంగా ఉంటాయి. వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. చర్మం కాంతివంతంగా మారి మృదువుగా ఉంటుంది. యవ్వనంగా కనిపిస్తారు. ముఖంపై ఉండే మొటిమలు, మచ్చలు తొలగిపోతాయి. చర్మం ఆరోగ్యంగా ఉంటుంది.

**రోగ నిరోధక శక్తికి..**

పసుపు కలిపిన పాలలో యాంటీ ఇన్‌ఫ్లామేటరీ, యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి. ఇవి రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. దీని వల్ల సీజనల్ వ్యాధులకు చెక్ పెట్టవచ్చు. ముఖ్యంగా దగ్గు, జలుబు వంటి వ్యాధులు తగ్గుతాయి. ఇన్‌ఫెక్షన్ల నుంచి ఉపశమనం లభిస్తుంది. వైరస్‌లు, బ్యాక్టీరియాలపై శరీరం పోరాటం చేస్తుంది. గొంతు నొప్పి, ఇతర శ్వాసకోశ సమస్యలను తగ్గించుకోవచ్చు. పసుపు కలిపిన పాలను తాగితే జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. పైత్య రసాలు సరిగ్గా ఉత్పత్తి అవుతాయి. మనం తిన్న ఆహారంలో ఉండే కొవ్వులను శరీరం సులభంగా జీర్ణం చేస్తుంది. అజీర్తి, తగ్గుతాయి. పసుపు కలిపిన పాలను తాగుతుంటే ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అయి మానసిక ప్రశాంతత లభిస్తుంది. నిద్ర చక్కగా పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు.

**మెదడు పనితీరుకు..**

పసుపులో ఉండే కర్క్యుమిన్ మెదడు పనితీరును మెరుగు పరుస్తుంది. నాడీ మండల గా ఏర్పడేలా చేస్తుంది. దీంతో మెదడు యాక్టివ్‌గా పనిచేస్తుంది. ఉత్తేజంగా ఉంటారు. ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతాయి. మతిమరుపు తగ్గుతుంది. కర్క్యుమిన్ యాంటీ డిప్రెసెంట్‌గా కూడా పనిచేస్తుంది. అందువల్ల పసుపు పాలను తాగితే మూడ్ మారుతుంది. డిప్రెషన్ నుంచి బయట పడవచ్చు. ఇలా పసుపు పాలు మనకు అనేక విధాలుగా మేలు చేస్తాయి. కనుక ఈ పాలను రోజూ తాగుతుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది

# నిమ్మ ఆకులను ఇలా వాడితే ఎన్నో ప్రయోజనాలు.. ఏయే వ్యాధులకు పనిచేస్తాయంటే..?

నిమ్మకాయలనువాడడం వల్ల ఎన్ని ఉపయోగాలు కలుగుతాయో అందరికీ తెలిసిందే. నిమ్మరసం అనేక ప్రయోజనాలను అందిస్తుంది. దీన్ని మనం తరచూ వంటల్లో ఉపయోగిస్తూనే ఉంటాం. నిమ్మరసాన్ని కొందరు నేరుగా తాగుతారు. నిమ్మకాయలను వాడడం వల్ల ఎన్ని ఉపయోగాలు కలుగుతాయో అందరికీ తెలిసిందే. నిమ్మరసం అనేక ప్రయోజనాలను అందిస్తుంది. దీన్ని మనం తరచూ వంటల్లో ఉపయోగిస్తూనే ఉంటాం. నిమ్మరసాన్ని కొందరు నేరుగా తాగుతారు. కొందరు గోరు వెచ్చని నీటిలో కలిపి సేవిస్తుంటారు. ఆయుర్వేద ప్రకారం నిమ్మరసం మనకు అనేక లాభాలను అందిస్తుంది. ఎంతో పురాతన కాలం నుంచే నిమ్మకాయలను ఆహారంగా, ఔషధంగా ఉపయోగిస్తున్నారు. అనేక సంప్రదాయ వైద్య విధానాల్లోనూ నిమ్మకాయలను వాడుతారు. అయితే కేవలం నిమ్మకాయలు మాత్రమే కాదు, నిమ్మ ఆకులు కూడా మనకు ఎంతగానో మేలు చేస్తాయి. ఈ ఆకుల్లో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. ఇవి వ్యాధులను తగ్గిస్తాయి. మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. నిమ్మ ఆకులతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు.

**చక్కని నిద్రకు..**

నిమ్మ ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను వడకట్టి అందులో కొద్దిగా తేనె కలిపి తాగవచ్చు. ఈ మిశ్రమం అద్భుతమైన ఔషధంగా పనిచేస్తుంది. దీన్ని ఒక కప్పు మోతాదులో రోజుకు 2 సార్లు తాగవచ్చు. మీరు రోజూ తాగే టీ, కాఫీలకు బదులుగా ఈ నిమ్మ ఆకుల టీని సేవిస్తుంటే ఎంతగానో ఉపయోగం ఉంటుంది. నిమ్మ ఆకుల టీలో అల్లం రసం కలిపి కూడా తాగవచ్చు. దీంతో ఇంకా ఎక్కువ లాభాలు కలుగుతాయి. నిమ్మ ఆకుల టీని సేవిస్తుంటే ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అవుతుంది. మెదడు ప్రశాంతంగా మారుతుంది. మానసిక ఆరోగ్యం మెరుగు పడుతుంది. రాత్రి పూట చక్కగా నిద్ర పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. ఈ ఆకుల టీని సేవిస్తుంటే నాడీ మండల వ్యవస్థ ప్రశాంతంగా మారుతుంది. టెన్షన్ మొత్తం తగ్గిపోయి ప్రశాంతంగా మారుతారు. అలసట, నీరసం తగ్గిపోతాయి.



**జీర్ణ వ్యవస్థ ఆరోగ్యానికి..**

నిమ్మ ఆకుల టీని సేవిస్తుంటే జీర్ణక్రియ మెరుగు పడుతుంది. తిన్న ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. గ్యాస్, అసిడిటీ, కడుపు ఉబ్బరం నుంచి ఉపశమనం లభిస్తుంది. ఆకలి పెరుగుతుంది. నిమ్మ ఆకుల్లో అనేక యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్ బారి నుంచి శరీరానికి జరిగే నష్టాన్ని నివారిస్తాయి. కణాలు ఆరోగ్యంగా ఉంటాయి. దీంతో గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. ఈ ఆకులతో తయారు చేసిన టీని రోజుకు 2 సార్లు తాగుతుంటే సీజనల్ వ్యాధులకు చెక్ పెట్టవచ్చు. ఆ ఆకుల్లో ఉండే విటమిన్ సి రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దీంతో దగ్గు, జలుబు తగ్గిపోతాయి. జ్వరం నుంచి త్వరగా కోలుకుంటారు.

**ఇలా వాడాలి..**

నిమ్మ ఆకులు ఆరోగ్యానికి మేలు చేసేవే అయినప్పటికీ వీటిని చెట్టు నుంచి తెంపిన తరువాత శుభ్రంగా కడగాలి. లేదంటే ఆకులపై ఉండే కృత్రిమ ఎరువులు, క్రిమి సంహారక మందుల తాలూకు అవశేషాలు మన శరీరంలోకి వెళ్లే ప్రమాదం ఉంది. వీలైనంత వరకు సేంద్రీయ పద్ధతిలో పె సేకరించిన ఆకులను వాడితే మంచిది. కొందరికి సిట్రస్ అలర్జీ ఉంటుంది. అలాంటి వారు నిమ్మ ఆకులను ఉపయోగించకూడదు. గర్భిణీలు, వాడే ముందు డాక్టర్ సలహా తీసుకోవడం మంచిది. నిమ్మ ఆకులతో తయారు చేసిన నీళ్లను స్నానం చేసే నీటిలో పోసి ఆ నీటితో స్నానం చేస్తే శరీరం తాజాగా మారుతుంది. చెమట వాసన రాకుండా ఉంటుంది. నిమ్మ ఆకులను పేస్ట్‌లా చేసి అందులో కొద్దిగా తేనె కలిపి ఆ మిశ్రమాన్ని ముఖానికి రాసికాసేపుఅయ్యాకకడిగేయాలి.ఇలాచేస్తుంటేముఖంని గారి ఒపునుసంతరించుకు ంటు ంది. నిమ్మ ఆకుల పేస్ట్‌లో పెరుగు కలిపి జుట్టుకు రాస్తుంటే జుట్టు రాలడం తగ్గిపోతుంది. శిరోజాలు ఒత్తుగా పెరిగి దృఢంగా మారుతాయి. కాంతివంతంగా కనిపిస్తాయి. ఇలా నిమ్మ ఆకులతో అనేక ప్రయోజనాలను పొందవచ్చు

# నాలుక పగలకుండా ఉండాలంటే పైనాపిల్ పండ్లను అసలు ఎలా తినాలి..?



వీటితో కలిగే లాభాలు ఏమిటి..? పైనాపిల్ పండ్లు మనకు దాదాపుగా ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటాయి. ఈ పండ్లను నేరుగా తినలేరు. కానీ జ్యూస్ చేసుకుని మాత్రం తాగుతారు. అయితే పైనాపిల్ పండ్లను నేరుగా తింటే నాలుక పగిలినట్లు అవుతుంది. పైనాపిల్ పండ్లు మనకు దాదాపుగా ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటాయి. ఈ పండ్లను నేరుగా తినలేరు. కానీ జ్యూస్ చేసుకుని మాత్రం తాగుతారు. అయితే పైనాపిల్ పండ్లను నేరుగా తింటే నాలుక పగిలినట్లు అవుతుంది. అందుకనే ఈ పండ్లను నేరుగా తినేందుకు ఇష్టపడరు. పైనాపిల్ పండ్లలో బ్రొమెలెయిన్ అనే ఎంజైమ్ ఉంటుంది. ఇది ప్రోటీన్లను జీర్ణం చేస్తుంది. అందుకనే ఈ పండ్లను తింటే నాలుక పగిలినట్లు అవుతుంది. అయితే ఇలా జరగకుండా ఉండాలంటే ఈ పండ్ల ముక్కలపై కాస్త ఉప్పు చల్లి తినాలి. లేదా పైనాపిల్ ముక్కలను పెనంపై కాస్త వేయించి రోస్ట్‌లా చేసి తినాలి. దీంతో బ్రొమెలెయిన్ ప్రభావం తగ్గుతుంది. నాలుక పగలదు. ఇక పైనాపిల్ పండ్లను రోజూ ఒక కప్పు మోతాదులో తినాలని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. దీంతో అనేక లాభాలు కలుగుతాయని అంటున్నారు.

**నాన్ వెజ్ సులభంగా జీర్ణం..**

పైనాపిల్ పండ్లలో ఉండే బ్రొమెలెయిన్ అనే ఎంజైమ్ మనం తిన్న ఆహారాన్ని జీర్ణం చేసేందుకు సహాయం చేస్తుంది. ముఖ్యంగా ప్రోటీన్లను త్వరగా జీర్ణం అయ్యేలా చేస్తుంది. అందువల్ల నాన్ వెజ్ వంటి ఆహారాలను తింటే సులభంగా జీర్ణం అయ్యేందుకు గాను పైనాపిల్ ముక్కలను తినాలి. ఈ పండ్లను తింటే అజీర్తి తగ్గుతుంది. ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. అలాగే గ్యాస్, కడుపు ఉబ్బరం, అసిడిటీ వంటి సమస్యలు ఏర్పడకుండా ఉంటాయి. పైనాపిల్ పండ్లను రోజుకు ఒక కప్పు మోతాదులో తింటే మనకు రోజుకు కావల్సిన విటమిన్ సిలో 100 శాతం లభిస్తుంది. ఇది యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. ఇన్‌ఫెక్షన్లు, వ్యాధుల నుంచి శరీరాన్ని రక్షిస్తుంది.

**ఎముకల దృఢత్వానికి..**

పైనాపిల్ పండ్లలో ఉండే బ్రొమెలెయిన్ అనే ఎంజైమ్ యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలను సైతం కలిగి ఉంటుంది. అందువల్ల ఈ పండ్లను తింటే శరీరంలో ఉండే వాపులు, నొప్పులు తగ్గిపోతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. విరిగిన ఎముకలు త్వరగా అతుక్కోవాలంటే పైనాపిల్ పండ్లను రోజూ తింటుండాలి. దీంతో ఎంతో మేలు జరుగుతుంది. పైనాపిల్ పండ్లలో మాంగనీస్ అధికంగా ఉంటుంది. ఇది ఎముకల నిర్మాణానికి దోహదం చేస్తుంది. ఎముకలు దృఢంగా మారేలా చూస్తుంది. పైనాపిల్ పండ్లను రోజూ ఒక కప్పు మోతాదులో తింటే చాలు మనకు రోజుకు కావల్సిన మాంగనీస్ లభిస్తుంది. ఇది ఎముకలను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఈ పండ్లలో విటమిన్ సితోపాటు ఫ్లేవనాయిడ్స్, ఫినోలిక్ యాసిడ్స్ అనబడే యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్ బారి నుంచి కణాలను రక్షిస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి, శరీరంలో అంతర్గతంగా ఉండే వాపులు తగ్గుతాయి. దీని వల్ల గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

**శ్వాసకోశ సమస్యలకు..**

పైనాపిల్ పండ్లలో ఉండే యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు శ్వాసకోశ సమస్యలను తగ్గిస్తాయి. ముఖ్యంగా సీజనల్ గా వచ్చే దగ్గు, జలుబు, ముక్కు దిబ్బడ వంటి సమస్యల నుంచి ఉపశమనాన్ని అందిస్తాయి. గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే కఫం కరిగిపోతుంది. శ్వాస నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోయి గాలి సరిగ్గా లభిస్తుంది. అయితే పైనాపిల్ పండ్లు ఆరోగ్యకరమే అయినప్పటికీ రోజుకు ఒక కప్పుకు మించి తినరాదు. తింటే సైడ్ ఎఫెక్ట్స్ వచ్చే అవకాశాలు ఉంటాయి. పొట్టలో అసౌకర్యం ఏర్పడుతుంది. కొందరికి పైనాపిల్ పండ్లలో ఉండే బ్రొమెలెయిన్ పడదు. వికారం, వాంతులను కలగజేసే అవకాశాలు ఉంటాయి. అలాంటి వారు కూడా ఈ పండ్లను తినకూడదు

# ఈ సీజన్‌లో అల్లం టీని రోజూ 2 సార్లు తాగాలి.. ఎందుకంటే..?

వర్షాకాలం కారణంగా చాలా మంది శ్వాసకోశ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. దగ్గు, జలుబు, ముక్కు దిబ్బడ, గొంతు నొప్పి వంటి సమస్యలు చాలా మందికి వస్తున్నాయి. వర్షాకాలం కారణంగా చాలా మంది శ్వాసకోశ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. దగ్గు, జలుబు, ముక్కు దిబ్బడ, గొంతు నొప్పి వంటి సమస్యలు చాలా మందికి వస్తున్నాయి. అయితే ఈ సమస్యలకు ఇంగ్లిష్ మెడిసిన్లను వాడాల్సిన పనిలేదు. మన ఇంట్లో ఒక పదార్థంతోనే వీటికి చెక్ పెట్టవచ్చు. అదే.. అల్లం. దీన్ని మనం రోజూ వంటల్లో వేస్తుంటాం. దీంతో వంటలకు చక్కని రుచి, వాసన వస్తాయి. ఆయుర్వేద ప్రకారం అల్లం ఎన్నో ఔషధ గుణాలను కలిగి ఉంటుంది. పలు ఔషధాల తయారీలోనూ దీన్ని ఉపయోగిస్తారు. అల్లంతో టీ తయారు చేసుకుని తాగితే ఈ సీజన్‌లో ఎన్నో లాభాలు కలుగుతాయి. ఒక పాత్రలో తగినంత నీళ్లను తీసుకుని అందులో కొద్దిగా తురిమిన అల్లాన్ని వేసి 10 నిమిషాల పాటు మరిగించాలి. తరువాత వడకట్టి గోరు వెచ్చగా ఉన్నప్పుడు అందులో కాస్త తేనె, నిమ్మరసం కలిపి తాగేయాలి. ఇలా అల్లం టీని రోజుకు 2 సార్లు ఉదయం. సాయంత్రం తాగితే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.వికారం, జీర్ణ సమస్యలకు..అల్లం టీని తాగడం వల్ల వికారం, వాంతికి వచ్చినట్లు ఉండడం వంటి సమస్యలు తగ్గిపోతాయి. ప్రయాణంలో వాంతులు కాకుండా ఉండాలన్నా లేదా గర్భిణీలు వాంతులను ఆపాలన్నా అల్లం టీని తాగితే ఉపశమనం లభిస్తుంది. క్యాన్సర్ కోసం కీమో థెరపీ చేయించుకునేవారికి తరచూ



సులభంగా కదులుతుంది. దీని వల్ల అజీర్తి ఉండదు. కడుపు ఉబ్బరం, గ్యాస్ తగ్గుతాయి. అల్లం టీని తాగితే జీర్ణాశయ ఎంజైమ్‌లు ఉత్పత్తి అవుతాయి. ఇవి మనం తిన్న ఆహారం సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తాయి.

# మతిమరుపు సమస్య ఇబ్బందులకు గురి చేస్తుందా..? అయితే ఈ ఆహారాలను రోజూ తినండి..!



వయస్సు మీద పడుతున్న కొద్దీ సహజంగానే ఎవరికైనా సరే మెదడు పనితీరు మందగిస్తుంది. దీంతో జ్ఞాపకశక్తి, ఏకాగ్రత తగ్గిపోతాయి. ఏ విషయంపై కూడా దృష్టి సారించలేకపోతుంటారు. ముఖ్యంగా మతిమరుపు సమస్య వస్తుంది. వయస్సు మీద పడుతున్న కొద్దీ సహజంగానే ఎవరికైనా సరే మెదడు పనితీరు మందగిస్తుంది. దీంతో జ్ఞాపకశక్తి, ఏకాగ్రత తగ్గిపోతాయి. ఏ విషయంపై కూడా దృష్టి సారించలేకపోతుంటారు. ముఖ్యంగా మతిమరుపు సమస్య వస్తుంది. ఇది తీవ్రతరం అయితే అల్జీమర్స్‌కు దారి తీస్తుంది. అయితే కొందరు యుక్త వయస్సులో ఉన్నప్పటికీ మతిమరుపు సమస్యతో బాధపడుతుంటారు. మెదడు పనితీరు మందగించినట్లు అనిపిస్తుంది. దేనిపై కూడా ధ్యాస పెట్టలేకపోతుంటారు. ఏకాగ్రత లోపిస్తుంది. అలాంటి వారు కొన్ని రకాల ఆహారాలను తీసుకుంటే ఎంతగానో మేలు జరుగుతుంది. మతిమరుపు అనేది పలు రకాల కారణాల వల్ల వస్తుంది. విటమిన్లు, మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్ల లోపం ఉంటే ఈ సమస్య ఎదురవుతుంది. అందుకు గాను కొన్ని ఆహారాలను తీసుకోవాల్సి ఉంటుంది. ఆ ఆహారాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందా

**.చేపలు..**

చేపలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు అధికంగా ఉంటాయి. అలాగే డోకోసాహెగ్జాఇనోయిక్ యాసిడ్ (డీహెచ్ఏ) కూడా ఉంటుంది. ఇవి మెదడు కణాలను నిర్మించేందుకు సహాయం చేస్తాయి. దీని వల్ల మెదడు, నాడీ మండల వ్యవస్థ కణాలు ఉత్తేజితం అవుతాయి. మెదడు పనితీరు మెరుగు పడుతుంది. జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెరుగుతాయి. మతిమరుపు తగ్గుతుంది. వారంలో కనీసం 2 సార్లు చేపలను తింటుంటే మతిమరుపు సమస్య నుంచి బయట పడవచ్చు. అలాగే మనకు అనేక రకాల బెర్రీ పండ్లు సైతం అందుబాటులో ఉన్నాయి. బ్లూబెర్రీలు, స్ట్రాబెర్రీలు, బ్లాక్ బెర్రీలు, రాస్ప్‌బెర్రీలను తరచూ ఆహారంలో భాగం చేసుకోవాలి. ఈ బెర్రీ పండ్లలో ఫ్లేవనాయిడ్స్, ఆంథో సయనిన్స్ అనబడే యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలను కూడా కలిగి ఉంటాయి. ఇవి మెదడుపై పడే ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో మెదడు కణాలు వాపులకు గురి కాకుండా ఉంటాయి. మెదడు కణాలు ఉత్తేజితం చెంది ఆరోగ్యంగా ఉంటాయి. దీని వల్ల మెదడు చురుగ్గా మారుతుంది. మతిమరుపు తగ్గుతుంది.

**ఆకుకూరలు..**

ఆకుపచ్చని కూరగాయలు, ఆకుకూరలను మెదడుకు అద్భుతమైన ఆహారంగా చెప్పవచ్చు. పాలకూర ఈ జాబితాలో ప్రథమ స్థానంలో నిలుస్తుంది. ఇందులో విటమిన్ కె, లుటీన్, ఫోలేట్, బీటా కెరోటిన్ అధికంగా ఉంటాయి. ఇవి మానసిక ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తాయి. మెదడు యాక్టివ్‌గా పనిచేసేలా చేస్తాయి. మెదడు కణాలను నిర్మించేందుకు సహాయం చేస్తాయి. దీంతో జ్ఞాపకశక్తి పెరుగుతుంది. మతిమరుపు తగ్గిపోతుంది. అలాగే వాల్ నట్స్, బాదంపప్పు, గుమ్మడి విత్తనాలు, పొద్దు తిరుగుడు విత్తనాలను రోజూ తింటున్నా కూడా ఎంతో మేలు జరుగుతుంది. వీటిల్లో విటమిన్ ఇ అధికంగా ఉంటుంది. ఇది మెదడు కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తుంది. మెదడు కణాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. వీటిల్లో ఉండే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు, జింక్, మెగ్నిషియం, కాపర్, ఐరన్ వంటి పోషకాలు నాడీ మండల వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. మతిమరుపు సమస్య తగ్గేలా చేస్తాయి.

**కోడిగుడ్డు..**

రోజూ ఒక కోడిగుడ్డును తింటే ఆరోగ్యంగా ఉండవచ్చని, ఎలాంటి రోగాలు రావని వైద్యులు చెబుతుంటారు. అయితే రోజుకు ఒక గుడ్డును తింటే మెదడు సైతం ఆరోగ్యంగా ఉంటుంది. యాక్టివ్‌గా పనిచేస్తుంది. కోడిగుడ్లలో కోలిన్ ఉంటుంది. ఇది అసిటైల్ కోలిన్ అనే న్యూరోట్రాన్స్‌మిటర్‌ను ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. దీని వల్ల జ్ఞాపకశక్తి పెరుగుతుంది. మానసిక ఆరోగ్యం మెరుగు పడుతుంది. గుడ్లలో ఉండే విటమిన్లు బి6, బి12, ఫోలేట్ వయస్సు మీద పడడం వల్ల మెదడు కణాలు క్షీణించే రేటును తగ్గిస్తాయి. దీంతో మెదడు ఎల్లప్పుడూ ఉత్తేజంగా ఉంటుంది. మతిమరుపు తగ్గిపోతుంది. అయితే కోడిగుడ్డులో ఉండే పచ్చని సొనను తింటేనే ఈ లాభాలు కలుగుతాయి. అలాగే పసుపు కూడా మెదడు ఆరోగ్యానికి మేలు చేస్తుంది. పసుపు కలిపిన పాలను తాగుతుంటే మెదడు ఆరోగ్యంగా ఉండడమే కాకుండా మెదడు కణాలు నిర్మాణమవుతాయి. దీంతో మతిమరుపు తగ్గుతుంది. జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెరుగుతాయి. ఇలా పలు ఆహారాలను తరచూ తీసుకుంటుంటే మతిమరుపు సమస్యను తగ్గించుకోవచ్చు

# అసలు మునగాకులను ఎలా తినాలి..? వీటిలో ఏమేం లాభాలు కలుగుతాయి..?



కూరగాయలు, ఆకుకూరలు అంటే మనకు మార్కెట్‌లో అందుబాటులో ఉన్నవే కనిపిస్తాయి. కానీ మన చుట్టూ పరిసరాల్లో ఉండే వాటి గురించి అంతగా ఆలోచించం. నిజానికి అలాంటి కూరగాయలు లేదా ఆకుకూరల్లోనే అనేక ఔషధ గుణాలు ఉంటాయి. కూరగాయలు, ఆకుకూరలు అంటే మనకు మార్కెట్‌లో అందుబాటులో ఉన్నవే కనిపిస్తాయి. కానీ మన చుట్టూ పరిసరాల్లో ఉండే వాటి గురించి అంతగా ఆలోచించం. నిజానికి అలాంటి కూరగాయలు లేదా ఆకుకూరల్లోనే అనేక ఔషధ గుణాలు ఉంటాయి. అలాంటి వాటిల్లో మునగాకులు కూడా ఒకటి అని చెప్పవచ్చు. వీటిని బయట మార్కెట్‌లో విక్రయించరు. అలా అని చెప్పి వీటిని తినకూడదు అని కాదు, తినవచ్చు, కానీ వాటిని తినాలని చెప్పి చాలా మందికి అవగాహన లేదు, ఆయుర్వేదం దీని గురించి చాలా స్పష్టంగా వివరించింది. మునగాకులు ఏకంగా 300కు పైగా రోగాలను నయం చేస్తాయని ఆయుర్వేద వైద్యులు చెబుతుంటారు. అయితే మునగాకులు ఆరోగ్యకరమైనవి అని తెలుసు కానీ వాటిని ఎలా తినాలి.. అని చాలా మంది సందేహిస్తుంటారు. ఇందుకు ఆయుర్వేద వైద్యులు ఏమని సమాధానాలు చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం.

**మునగాకుల పొడి..**

మునగాకులను ఎండబెట్టి పొడి చేసి ఆ పొడిని ఉపయోగించవచ్చు. దీన్ని మీరు రోజూ తాగే జ్యూస్‌లలో, స్మూతీల వంటి వాటిలో కలిపి తీసుకోవచ్చు. రోజుకు 1 నుంచి 2 టీస్పూన్ల మునగాకు పొడిని వాడితే సరిపోతుంది. ఒక గ్లాస్ యాపిల్ లేదా నారింజ పండ్ల జ్యూస్‌లోనూ ఈ పొడిని కలిపి తీసుకోవచ్చు. సలాడ్స్, రోస్ట్ చేయబడిన కూరగాయలు, పాస్తా, కోడిగుడ్లపై ఈ పొడిని చల్లి తినవచ్చు. సూప్‌లు, చారు, రసం వంటి వాటిల్లోనూ కలిపి తీసుకోవచ్చు. మునగాకుల పొడితో టీ తయారు చేసి తాగవచ్చు. వేడి నీటిలో మునగాకుల పొడిని కలిపి 5 నిమిషాల పాటు అలాగే ఉంచాలి. తరువాత నీటిని వడకట్టి అందులో రుచికోసం తేనె, నిమ్మరసం కలిపి తాగవచ్చు. మీరు తినే గోధుమ బ్రెడ్ వంటి వాటిపై కూడా ఈ పొడిని చల్లి తినవచ్చు. పెరుగు, ఓట్‌మీల్, చియా విత్తనాలతోనూ కలిపి తినవచ్చు.

**మునగాకులు..**

మీరు తినే సలాడ్స్‌లో మునగాకులను నేరుగా కలిపి తినవచ్చు. రోజూ చేసుకునే కూరల్లోనూ మునగాకులను కొద్దిగా వేయవచ్చు. సూప్‌లలోనూ మునగాకులను వేసి తీసుకోవచ్చు. ఈ విధంగా మునగాకులను లేదా వాటి పొడిని తీసుకుంటే అనేక లాభాలు కలుగుతాయి. అయితే పొడి రూపంలో తీసుకుంటే 1 లేదా 2 టీస్పూన్లకు మించకూడదు. లేదంటే సైడ్ ఎఫెక్ట్స్ సంభవించే అవకాశాలు ఉంటాయి. ఇక మునగాకుల్లో అనేక పోషకాలు ఉంటాయి. ఇవి మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. రోగాలు రాకుండా చూస్తాయి. మునగాకుల్లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. ఈ ఆకుల్లో ఉండే విటమిన్ ఎ కంటి చూపును పెంచడంతోపాటు రోగ నిరోధక వ్యవస్థ బలంగా మారేలా చేస్తుంది. పాలు, పాలకూర వంటి వాటి కన్నా మునగాకుల్లోనే కొన్ని వందల రెట్ల క్యాల్షియం ఎక్కువగా ఉంటుంది.

**లాభాలు..**

క్లోరోజెనిక్ యాసిడ్, బీటా కెరోటిన్ వంటి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు అధిక మొత్తంలో ఉంటాయి. ఇవి శరీరంలో అంతర్గతంగా వచ్చే వాపులను తగ్గిస్తాయి. దీంతో రక్త నాళాలు ఆరోగ్యంగా ఉంటాయి. గుండె పోటు రాకుండా నివారిస్తాయి. కొలెస్ట్రాల్ అధికంగా ఉన్నవారు రోజూ మునగాకులను తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. ఈ ఆకులను తినడం వల్ల లేదా పొడిని వాడడం వల్ల షుగర్ లెవల్స్ సైతం తగ్గుతాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. ఇలా మునగాకులను తీసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు

# లోన్ కట్టకుంటే ఫోన్ లాక్.. క్రెడిట్‌తో మొబైల్ కొంటే జాగ్రత్త

**కిస్తీ కట్టకపోతే ఫోన్ ఇక వాడలేరు**

**ఫోన్ లాకింగ్‌పై రుణదాతలకు అనుమతినిచ్చే యోచనలో ఆర్బీఐ**

**రుణదాతలకు అనుమతిచ్చే యోచనలో ఆర్బీఐ**

క్రెడిట్‌పై మొబైల్ ఫోన్లు కొన్నాక ఆ రుణాన్ని తీర్చకుండా దాటవేస్తున్నారా?అయితేఆఫోన్లుపనికిరాకుండాపోయేఅవకా శాలున్నాయి జాగ్రత్త. లోన్ ద్వారా మొబైల్స్ కొని, ఆ లోన్ ఎగవేతలకు పాల్పడుతున్నవారికి చెక్ పెట్టేందుకు ఆర్బీఐ ఓ ఆలోచన చేస్తున్నది మరి.క్రెడిట్‌పైమొబైల్‌ఫోన్లుకొన్నాకఆరుణాన్నితీర్చకుండా దాటవేస్తున్నారా?అయితే ఆ ఫోన్లు పనికిరాకుండాపోయే అవకాశాలున్నాయి జాగ్రత్త.లోన్‌ద్వారామొబైల్స్‌కొని,ఆలోన్‌ఎగవేతలకుపాల్ప డుతున్న వారికి చెక్ పెట్టేందుకు ఆర్బీఐ ఓ ఆలోచన చేస్తున్నది మరి. ఇందులో భాగంగానే మొబైల్ ఫోన్ కొనడానికి తీసుకున్న రుణం చెల్లించకపోతే ఆ రుణం ఇచ్చిన సంస్థలకు సదరు ఫోన్లను లాక్ చేసే అధికారం ఇవ్వాలనిచూస్తున్నది.లోన్ కిస్తీలు కట్టకపోతే ఏ ఫోన్ కోసమైతే అప్పు ఇచ్చారోదాన్నివినియోగించకుండాచేసేస్తారన్నమాట.మొండి బకాయిలకు అడ్డుకట్ట వేసేందుకే ఈ ప్లాన్ అని బ్యాంకింగ్ వర్గాలు చెప్తున్నాయి.ఫోన్‌లాక్‌ఇలా..లోన్ ద్వారా మొబైల్ ఫోన్ కొంటున్నప్పుడే ఆ రుణంఇచ్చేసంస్థలుసదరు ఫోన్లలో ఓ యాప్‌ను ఇన్‌స్టాల్ చేస్తాయి. మీరు రుణ వాయిదాలు సక్రమంగా చెల్లిస్తే ఏ సమస్యా లేదు. కానీ ఈఎంఐలను చెల్లించకపోతే మాత్రం ఆ యాప్ ద్వారా మీ రుణదాతలు ఫోన్‌ను లాక్ చేసేస్తారు. దీంతో దాన్ని ఇక మీరు వాడుకోలేరు. ఈ మేరకు ఫోన్-లాకింగ్‌మెకానిజంపైమార్గద ర్శకాలురాను న్నాయి. రుణదాతలతో సంప్రదించి ఆర్బీఐఓతుదినిర్ణయానికివస్తుందని సమాచారం. నిజానికి గత ఏడాదే ఈ ఆలోచన వచ్చిందని, దీంతో త్వరలోనే ఇది అమల్లోకి రావచ్చని కూడా అంటున్నారు. ఇదే జరిగితే చోళమండలం ఫైనాన్స్ వంటిసంస్థలకు ప్రయోజనం చేకూరవచ్చన్న అంచనాలు ఇండస్ట్రీ నుంచి వినిపిస్తున్నాయి. కన్స్యూమర్ డ్యూరబుల్ లోన్లలో 85 శాతం వాటా బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలదే. అలాగే లోన్ రికవరీలతోపాటు క్రెడిట్ స్కోర్ తక్కువగా ఉన్నవారికీ రుణలభ్యత పెరగవచ్చన్న అభిప్రాయాలూ వ్యక్తమవుతున్నాయి.పెద్ద ఎత్తున మొబైల్ కొనుగోళ్లుప్రస్తుతం దేశ జనాభా 140 కోట్లపైనే. ఇందులో 116 కోట్ల మంది మొబైల్ ఫోన్లు వాడుతున్నట్టు టెలికం రెగ్యులేటర్ ట్రాయ్ చెప్తున్నది. ఇక మొబైల్ ఫోన్లు సహా కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ అమ్మకాల్లో మూడింటా ఒక వంతు రుణాలపైనే జరుగుతున్నాయని నిరుడు హోమ్ క్రెడిట్ ఫైనాన్స్ చేసిన అధ్యయనం ద్వారా తేలింది. నిత్యం అప్‌డేట్స్, అధునాతన ఫీచర్లతో రకరకాల ఫోన్లు మార్కెట్‌లో సందడి చేస్తుండటంతో క్రెడిట్ ఆధారంగా మొబైల్ ఫోన్ల విక్రయాలైతే ఏటేటా భారీఎత్తునపెరుగుతున్నాయని సర్వేలు సైతం వెల్లడిస్తున్నాయి.అయితే డిఫాల్టర్లూ పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తున్నది. ఇక లక్ష రూపాయల దిగువన ఉన్న రుణాలకైతే ఎగవేత రిస్క్ ఎక్కువగా ఉంటున్నది. దీంతోనే ఆర్బీఐ పైవిధంగా అడుగులు వేస్తున్నది. ఇదిలావుంటే లాక్ చేసిన ఫోన్లలో ఉన్న వినియోగదారుల విలువైన సమాచారం చోరీ లేదా దుర్వినియోగం కాకుండా తీసుకునే చర్యలపైనా ఆర్బీఐ దృష్టిపెట్టినట్టు తెలుస్తున్నది



# ఇన్ఫీ 18 వేల కోట్ల బైబ్యాక్




దేశీయ ఐటీ దిగ్గజాల్లో ఒకటైన ఇన్ఫోసిస్ మరోసారి భారీ స్థాయి బైబ్యాక్‌ను ప్రకటించింది. రూ.18 వేల కోట్ల విలువైన షేర్ల తిరిగి కొనుగోలు ప్రక్రియకు కంపెనీ బోర్డు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. నదేశీయ ఐటీ దిగ్గజాల్లో ఒకటైన ఇన్ఫోసిస్ మరోసారి భారీ స్థాయి బైబ్యాక్‌ను ప్రకటించింది. రూ.18 వేల కోట్ల విలువైన షేర్ల తిరిగి కొనుగోలు ప్రక్రియకు కంపెనీ బోర్డు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. కంపెనీ చరిత్రలో ఒకేసారి ఇంతటి స్థాయిలో బైబ్యాక్ ప్రకటించడం ఇదే తొలిసారి. రూ.5 ముఖ విలువ కలిగిన 2.41 శాతానికి సమానమైన 10 కోట్ల ఈక్విటీ షేర్లను తిరిగి హస్తగతం చేసుకోనున్నది. ఒక్కో షేరుకు రూ.1,800 చెల్లించనున్నది. గురువారం స్టాక్ మార్కెట్ ముగిసే సమయానికి నమోదైన షేరు ధర కంటే 19 శాతం ఎక్కువకు కొనుగోలు చేయనున్నది. ఈ బైబ్యాక్ ప్రతిపాదనపై కంపెనీ బోర్డు సమావేశమై అనుమతినిచ్చింది.ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికం చివరినాటికి కంపెనీ వద్ద 884 మిలియన్ డాలర్లు(రూ.7,805 కోట్లు) నగదు నిల్వలు ఉన్నాయి. ఈ మొత్తాన్ని బైబ్యాక్ కోసం వినియోగించబోతున్నది. స్టాక్ మార్కెట్ ముగిసే సమయానికి కంపెనీ షేరు ధర 1.51 శాతం నష్టపోయి రూ.1,509.50 వద్ద నిలిచింది. 2017లో సంస్థ తొలిసారిగా బైబ్యాక్‌ను ప్రకటించింది. మళ్లీ ఎనిమిదేండ్ల తర్వాత షేర్లను తిరిగి కొనుగోలు చేయబోతున్నది. అప్పట్లో 4.92 శాతానికి సమానమైన 11.3 కోట్ల షేర్లను తిరిగి కొనుగోలు చేసిన విషయం తెలిసిందే. ఒక్కో షేరుకు రూ.1,150 చెల్లించి మొత్తంగా రూ.13 వేల కోట్ల నిధులను వెచ్చించింది.

# ఎల్ఐసీకి కష్టకాలం.. 70 శాతం వరకు




కోల్పోయిన పెట్టుబడులు బీమా దిగ్గజం ఎల్ఐసీ కష్టకాలాన్ని ఎదుర్కొంటున్నది. గడిచిన ఏడాదికాలంలో కంపెనీ షేర్లు 15 శాతం వరకు తగ్గగా, అలాగే సంస్థ పెట్టుబడులు పెట్టినదాంట్లో 70 శాతం సంస్థల షేర్లు 70 శాతం వరకు నష్టపోయాయి. బీమా దిగ్గజం ఎల్ఐసీ కష్టకాలాన్ని ఎదుర్కొంటున్నది. గడిచిన ఏడాదికాలంలో కంపెనీ షేర్లు 15 శాతం వరకు తగ్గగా, అలాగే సంస్థ పెట్టుబడులు పెట్టినదాంట్లో 70 శాతం సంస్థల ు నష్టపోయాయి. తాజాగా ట్రెండ్లీనే విడుదల చేసిన డాటాలో ఈ విషయాన్ని స్పష్టంచేసింది. గతేడాది సెప్టెంబర్‌లో 52 వారాల గరిష్ఠ స్థాయికి చేరుకున్నదాంతో పోలిస్తే ప్రస్తుతం కంపెనీ షేరు 20 శాతం నష్టపోయింది. అలాగే ఈ ఏడాది మార్చిలో 52 వారాల కనిష్ఠ స్థాయి రూ.715.30కి పడిపోయిన విలువ ప్రస్తుతం ఈ భారీ నష్టాల నుంచి కోలుకున్నది. గడిచిన 200 రోజుల సరాసరి షేరు ధర రూ.865 స్థాయిలో ఉన్నది. జూన్‌తో ముగిసిన త్రైమాసికంలోకంపెనీ రూ.2,25,451 కోట్ల ఆదాయంపై రూ.10,957 కోట్ల నికర లాభాన్ని గడించింది.కంపెనీ షేరు ధర రూ.850 నుంచి రూ.920 మధ్యలోనే స్వల్పకాలం పాటు కొనసాగనున్నదని, భవిష్యత్తులో రూ.1,000 మార్క్‌కు చేరుకునే అవకాశం ఉన్నదని దలాల్‌స్ట్రీట్ వర్గాలు అంచనావేస్తున్నాయి. గడిచిన ఏడాదికాలంలో కంపెనీ పెట్టుబడులు పెట్టిన 186 సంస్థల షేర్లు 70 శాతం వరకు నష్టపోయాయి. వీటిలో 150 సూచీలు రెండంకెల స్థాయిలో పతనాన్ని మూటగట్టుకున్నాయి. వీటిలో వీఎల్ ఈ-గవర్నెన్స్ అండ్ ఐటీ సొల్యూషన్స్, ఫ్లెక్సిటఫ్ వెంచర్స్ ఇంటర్నేషనల్, ఈజీ ట్రిప్ ప్లానర్స్, జైప్రకాశ్ అసోసియేట్, వాక్రెంజ్, సిమెన్స్, జై కార్ప్ షేర్లు 50 శాతానికి పైగా నష్టపోయాయి. 13 షేర్లు 40 శాతం నుంచి 50 శాతం వరకు పతనం చెందాయి. వీటిలో పంజాబ్ అండ్ సింద్ బ్యాంక్, అదానీ గ్రీన్ ఎనర్జీ, ఇండస్‌ఇండ్ బ్యాంకులు ఉన్నాయి.25 వేల పాయింట్ల పైకి నిఫ్టీదేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా లాభాల బాటపడుతున్నాయి. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీరేట్లను తగ్గించే అవకాశాలుండటం మదుపరుల్లో ఉత్సాహాన్ని నింపింది. ఫలితంగా 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ వరుసగా నాలుగో రోజూ లాభాల్లో ముగిసింది. ఇంట్రాడేలో 200 పాయింట్లకు పెరిగిన సూచీ చివరకు మార్కెట్ ముగిసే సమయానికి 123.58 పాయింట్లు అందుకొని 81,548.73 వద్ద నిలిచింది. దీంతోపాటు నిఫ్టీ మూడు వారాల గరిష్ఠ స్థాయి 25 వేల కీలక మైలురాయిని అధిగమించింది.చివరకు 32.40 పాయింట్లు అందుకొని 25,005.50 వద్ద స్థిరపడింది. గత నాలుగు రోజుల్లో సెన్సెక్స్ 837.97 పాయింట్లు, గత ఏడు రోజుల్లో నిఫ్టీ 290.45 పాయింట్లు ఎగబాకినట్టు అయ్యాయి. ఎన్టీపీసీ, యాక్సిస్ బ్యాంక్, పవర్‌గ్రిడ్, భారతీ ఎయిర్‌టెల్, ఎటర్నల్, సన్‌ఫార్మా షేర్లు లాభాల్లో ముగిశాయి. కానీ, ఇన్ఫోసిస్, టైటాన్, అల్ట్రాటెక్ సిమెంట్, హెచ్‌యూఎల్ షేర్లు నష్టాల్లోకి జారుకున్నాయి

# వాహన రంగానికి జోష్..



సియామ్ వర్గాలు వెల్లడి కేంద్ర ప్రభు త్వం ఇటీవల జీఎస్టీ రేట్లను తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయం ఆటోమొబైల్ రంగం టాప్‌గేర్‌లో దూసుకుపోవడానికి దోహదం చేయనున్నదని ఆటోమొబైల్ తయారీదారుల సంఘం సియామ్ వెల్లడించారు.న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11: కేంద్ర ప్రభుత్వం ఇటీవల జీఎస్టీ రేట్లను తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయం ఆటోమొబైల్ రంగం టాప్‌గేర్‌లో దూసుకుపోవడానికి దోహదం చేయనున్నదని ఆటోమొబైల్ తయారీదారుల సంఘం సియామ్ వెల్లడించారు. వాహన ధరలు భారీగా తగ్గనుండటంతో అమ్మకాలు టాప్‌గేర్‌లో దూసుకుపోయే అవకాశాలున్నాయని తెలిపింది. ప్రస్తుత పండుగ సీజన్ అమ్మకాలు రెండంకెల వృద్ధి సాధించనున్నదని ఆశిస్తున్నట్టు సియామ్ ప్రెసిడెంట్ శైలేష్ చంద్ర తెలిపారు.ఎస్టీ వల్ల కలిగే ఆర్థిక ప్రయోజనాలను ఆటోమొబైల్ సంస్థలు ఇప్పటికే తమ వాహన ధరలను తగ్గిస్తున్నట్టు ప్రకటించాయి కూడా. అలాగే ఎగుమతులు కూడా 14 శాతం ఎగబాకి 7.7 లక్షల యూనిట్లు ఇతర దేశాలకు ఎగుమతి అయ్యాయి. కార్లతోపాటు ద్విచక్ర వాహన అమ్మకాలు తిరిగి పుంజుకునేదశకు చేరుకున్నాయని, ప్రస్తుతం సింగిల్ డిజిట్‌లో వృద్ధి నమోదుకాగా, వచ్చే నెల నుంచి రెండంకెల స్థాయిలో ఉంటుందని ఆయన అంచనావేస్తున్నారు

# హైదరాబాద్‌లో హార్ట్‌ఫోర్డ్ టెక్నాలజీ




సెంటర్ అమెరికాకు చెందిన బీమా కంపెనీ ది హార్ట్‌ఫోర్డ్..హైదరాబాద్‌లో నూతన టెక్నాలజీ సెంటర్‌ను ప్రారంభించినట్టు ప్రకటించింది. అమెరికాకు చెందిన బీమా కంపెనీ ది హార్ట్‌ఫోర్డ్..హైదరాబాద్‌లో నూతన టెక్నాలజీ సెంటర్‌ను ప్రారంభించినట్టు ప్రకటించింది. వ్యూహాత్మక వ్యాపార విస్తరణలో భాగంగా మరో మైలురాయికి చేరుకున్నట్టు, టెక్నాలజీ విభాగాన్ని మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ఇక్కడ సెంటర్‌ను నెలకొల్పినట్టు కంపెనీ చీఫ్ ఇన్ఫర్మేషన్ అధికారి శేఖర్ పన్నాల తెలిపారు.కృత్రిమ మేధస్సు(ఏఐ), డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ డెవలప్‌మెంట్‌పై మరింత దృష్టిసారించడానికి ఈ సెంటర్ దోహదం చేయనున్నదన్నారు

# ఆల్‌టైమ్ కనిష్ఠానికి రూపీ



డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ గురువారం ట్రేడింగ్‌లో ఆల్‌టైమ్ కనిష్ఠానికి దిగజారింది. మునుపెన్నడూ లేనివిధంగా 88.35 స్థాయి వద్ద ముగిసింది. బుధవారం ముగింపుతో చూస్తే 24 పైసలు క్షీణించింది. డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ గురువారం ట్రేడింగ్‌లో ఆల్‌టైమ్ కనిష్ఠానికి దిగజారింది. మునుపెన్నడూ లేనివిధంగా 88.35 స్థాయి వద్ద ముగిసింది. బుధవారం ముగింపుతో చూస్తే 24 పైసలు క్షీణించింది. భారత్-అమెరికాల మధ్య టారిఫ్‌ల అంశం.. రూపీపై గట్టిగానే ప్రభావం చూపినట్టు నిపుణులు తాజా ట్రేడింగ్ సరళిని విశ్లేషిస్తున్నారు. దేశీయ మార్కెట్ల నుంచి తరలిపోతున్న విదేశీ మదుపరుల పెట్టుబడులు సైతం మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీసినట్టు ఫారెక్స్ ట్రేడర్లు అభిప్రాయపడుతున్నారు. అలాగే అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు గతకొద్ది రోజులుగా పెరుగుతుండటంతో రూపాయిపై ఒత్తిడి నెలకొన్నదని కూడా పేర్కొంటున్నారు. దిగుమతిదారుల నుంచి డాలర్‌కు భారీగా డిమాండ్ కనిపించింది.ఈ క్రమంలోనే ఒకానొక దశలో 88.49కి రూపీ వాల్యూ పతనమైంది. అయితే చివరకు తిరిగి కోలుకున్నది. భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ రావడమేఇందుకు కారణంగా చెప్తున్నారు. కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పియూష్ గోయల్‌కూడాఇరుదేశాలమధ్య జరుగుతున్న వాణిజ్య చర్చలు సత్ఫలితాలనిచ్చే దిశగానేసాగుతున్నట్టుతెలిపారు. అయినప్పటికీ వడ్డీరేట్లపై అమెరికా ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ నిర్ణయాలు, ఆ దేశ ద్రవ్యోల్బణం గణాంకాలు, ట్రంప్ సర్కారు ఆయాదేశాలపైవేస్తున్నప్రతీకార సుంకాలు.. డాలర్ విలువ స్థిరత్వాన్ని ప్రభావితం చేయగలవన్నఅంచనాలైతేఉన్నాయి. కాగా,రూపాయివిలువ ఇంకా పతనమైతే.. అది దేశ ఆర్థిక వ్యవస్థనూ దెబ్బతీయడం ఖాయమనే చెప్పవచ్చు. దిగుమతులు భారమై, ద్రవ్యోల్బణం విజృంభించి, ఆర్బీఐ కఠిన ద్రవ్యవిధానాలతో దేశ జీడీపీ వృద్ధిరేటు మందగమనంలోకి జారుకునే వీలున్నది.

## ఆగని రూపాయి పతనం.. ఆల్‌టైమ్ కనిష్టానికి..!



రూపాయి పతనం ఆగడం లేదు. గురువారం డాలర్‌తో పోలిస్తే రూపాయి ఆల్‌టైమ్ కనిష్ఠస్థాయి88.44కి పడిపోయింది. ఆసియాలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అయిన భారత్‌పై అమెరికా సుంకాల ఒత్తిడికారణంగానేరూపా యివిలువపడిపోతుందని మార్కెట్‌నిపుణులుపేర్కొ ంటు న్నారు. రూపాయి పతనం ఆగడం లేదు. గురువారం డాలర్‌తో పోలిస్తే రూపాయి ఆల్‌టైమ్ కనిష్ఠ స్థాయి 88.44కి పడిపోయింది. ఆసియాలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అయిన భారత్‌పై అమెరికా సుంకాల ఒత్తిడి కారణంగానే రూపాయి విలువ పడిపోతుందని మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు. ఆగస్టు నుంచి భారత్‌పై అమెరికా సుంకాలు విధించడంతో భారత్‌పై పెట్టుబడిదారుల నమ్మకాన్ని ప్రభావితం చేస్తున్నాయని రూపాయి పతనం చూపుతోందని.. ఆసియా దేశాలలో రూపాయి బలహీన స్థితిలో ఉండడానికి ఇదే కారణమని చెబుతున్నారు. ఈ సంవత్సరం ఇప్పటివరకు విదేశీ పెట్టుబడిదారులు భారత స్టాక్ మార్కెట్ల నుంచి నికరంగా 11.7 బిలియన్ డాలర్లను ఉపసంహరించుకున్నారు.గత శుక్రవారం రూపాయి 88.36 కనిష్ఠ స్థాయికి పడిపోయింది. యూఎస్ భారీ సుంకాలు భారతదేశ వృద్ధి, వాణిజ్యాన్ని దెబ్బతీశాయి. ఈ ప్రభావాన్ని తగ్గించడానికి భారత ప్రభుత్వం జీఎస్టీ సంస్కరణలు తీసుకువచ్చింది. ఈ క్రమంలోనే భారత్, యూఎస్ మధ్య వాణిజ్య అడ్డంకులు తొలగించేందుకు నిరంతరం చర్చలను పరిశీలిస్తున్నాయి. రూపాయి పతనం వేగాన్ని తగ్గించేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జోక్యం చేసుకుంటోంది. సెంట్రల్ బ్యాంక్ మార్కెట్లో చురుగ్గానే వ్యవహరిస్తుందని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. అస్థిరతను తగ్గించడానికి, ప్రధాన హెచ్చుతగ్గులను నివారించేందుకు ఆర్‌బీఐ డాలర్లను విక్రయిస్తోందని భావిస్తున్నారు. ఈ జోక్యం ఏదైనా నిర్దిష్ట స్థాయిని నిర్వహించడం కాదని.. క్షీణతను స్థిరంగా ఉంచడం ద్వారా కంపెనీలు, పెట్టుబడిదారుల ఆందోళనను తగ్గించడమని బ్యాంకర్లు పేర్కొంటున్నారు

# ఎన్‌పీసీఐ కీలక నిర్ణయం..! యూపీఐ పేమెంట్స్ లిమిట్ భారీగా పెంపు..!




భారత జాతీయ చెల్లింపుల సంస్థ డిజిటల్ చెల్లింపుల వినియోగాన్ని మరింత ప్రోత్సహించే లక్ష్యంతో యూపీఐ వ్యవస్థలో కీలక మార్పులు చేసింది. నుంచి అమల్లోకి రానున్న ఈ కొత్త నిబంధనల ప్రకారం.. నిర్దిష్ట కేటగిరీలలో ధ్రువీకరించిన వ్యాపారులకు వినియోగదారులు రోజుకు గరిష్ఠంగా రూ.10 లక్షల వరకు చెల్లించేందుకు అనుమతి ఇచ్చింది. భారత జాతీయ చెల్లింపుల సంస్థ డిజిటల్ చెల్లింపుల వినియోగాన్ని మరింత ప్రోత్సహించే లక్ష్యంతో యూపీఐ వ్యవస్థలో కీలక మార్పులు చేసింది. సెప్టెంబర్ 15 నుంచి అమల్లోకి రానున్న ఈ కొత్త నిబంధనల ప్రకారం.. నిర్దిష్ట కేటగిరీలలో ధ్రువీకరించిన వ్యాపారులకు వినియోగదారులు రోజుకు గరిష్ఠంగా రూ.10 లక్షల వరకు చెల్లించేందుకు అనుమతి ఇచ్చింది. ఇప్పటి వరకు పెద్ద మొత్తంలో చెల్లింపుల కోసం చెక్కులు లేదా బ్యాంక్ బదిలీలపై ఆధారపడాల్సి వచ్చేది. కానీ, తాజా మార్పులతో యూపీఐ ద్వారానే అధిక విలువ కలిగిన లావాదేవీలు జరిపేందుకు మార్గం ఏర్పడింది. ప్రధాన ఉద్దేశం వినియోగదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించడం, డిజిటల్ లావాదేవీలను మరింత వేగవంతం చేయడమే ఉద్దేశం. అయితే, వ్యక్తుల మధ్య (పర్సన్ టు పర్సన్) నగదు బదిలీల పరిమితి మాత్రం యథాతథంగా ఉంది. రోజుకు రూ.1 లక్షలు చెల్లించవచ్చు.ఇన్సూరెన్స్ : ఒక్కో లావాదేవీకి రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంపు. రోజుకి గరిష్ఠంగా రూ.10 లక్షల వరకు అనుమతి ఉంటుంది.రుణాలు-ఈఎంఐ : ఒక్క లావాదేవీకి రూ.5 లక్షలు, రోజుకి రూ.10 లక్షల వరకు చెల్లింపులు చేసే అవకాశం ఉంటుంది.ప్రయాణ రంగం : పరిమితి రూ.లక్ష నుంచి రూ.5 లక్షలకు పెంపు. రోజుకి గరిష్ఠంగా రూ.10 లక్షలు.క్రెడిట్ కార్డ్ బిల్లులు : ఒక్క లావాదేవీకి రూ.5 లక్షలు, రోజుకి రూ.6 లక్షల వరకు చెల్లింపులకు అవకాశం.నగల కొనుగోళ్లు : లావాదేవీ పరిమితి రూ.1 లక్ష నుంచి రూ.2 లక్షలకు పెంపు. రోజుకి రూ.6 లక్షల వరకు అనుమతి.ప్రభుత్వ సేవలు : పోర్టల్‌లో పన్నులు, డిపాజిట్ల చెల్లింపుల పరిమితి రూ.1 లక్ష నుంచి రూ.5 లక్షలకు పెరిగింది.బ్యాంకింగ్ సేవలు : డిజిటల్ టర్మ్ డిపాజిట్లకు పరిమితి రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంపు.ఈ మార్పులు, వ్యాపార లావాదేవీలు మాత్రమే కాకుండా ప్రయాణాలు, బీమా, రుణ చెల్లింపులు, ఇతర ఆర్థిక కార్యకలాపాల్లో యూపీఐ మరింత ప్రభావవంతంగా మారే అవకాశం ఉందని ఎన్‌సీపీఐ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.ఎన్‌సీపీఐ ఆశించిన విధంగా.. ఇది దేశంలోని డిజిటల్ చెల్లింపుల విస్తరణకు నూతన దిశను చూపనుంది.

# స్పిరిట్ షూట్‌కు బ్రేక్.. హామీ ప్రకారం జపాన్‌కు ప్రభాస్



గ్లోబల్ స్టార్ యాక్టర్ ప్రభాస్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాల్లో నటిస్తున్నాడని తెలిసిందే. ముందుగా ప్రకటించిన ప్రకారం జపాన్‌లో బాహుబలి : ది ఎపిక్ స్పెషల్ ప్రీమియర్‌కు హాజరు కావాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ప్రభాస్ గురువారం జపాన్‌కు వెళ్లాడు. ఈవెంట్‌కు బాహుబలి ఫ్రాంచైజీ నిర్మాత శోభు యార్లగడ్డ కూడా హాజరు కానున్నారు. బాహుబలి : ది ఎపిక్ జపాన్‌లో 2025 డిసెంబర్ 12న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ మేరకు మేకర్స్ డిసెంబర్ 5, 6వ తేదీల్లో స్పెషల్ ప్రీమియర్స్ ఏర్పాటు చేశారు. ప్రభాస్ కల్కి 2898 ఏడీ ప్రమోషన్స్ టైంలో జపాన్‌లో తాను కలవలేకపోయిన అభిమానులను కలుస్తానని హామీనిచ్చాడని తెలిసిందే. వారికిచ్చిన మాట ప్రకారం రేపు జపాన్‌లో అభిమానులతో చిట్‌చాట్ చేయనున్నాడు. ఇదిలా ఉంటే యానిమల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా ఇప్పటికే షూటింగ్ మొదలు పెట్టిన విషయం తెలిసిందే. ప్రభాస్, తృప్తి డిమ్రిపై వచ్చే కొన్ని సన్నివేశాలను కూడా ఇటీవలే షూట్ చేశారు. షూటింగ్ నుంచి చిన్న బ్రేక్ తీసుకున్న ప్రభాస్ జపాన్ టూర్ అయిపోగానే మళ్లీ స్పిరిట్ షూట్‌తో బిజీగా కానున్నాడు. టాలీవుడ్ డైరెక్టర్ మారుతి-ప్రభాస్ కాంబోలో రాజాసాబ్ వస్తుందని తెలిసిందే. హార్రర్ కామెడీ జోనర్‌లో వస్తోన్న ఈ చిత్రాన్ని సంక్రాంతి కానుకగా 2026 జనవరి 9న విడుదల చేయనున్నారు. ఇప్పటికే ప్రమోషన్స్‌లో భాగంగా లాంచ్ చేసిన పోస్టర్లు, టీజర్లు, ట్రైలర్స్‌కు మంచి స్పందన వస్తోంది.





# పూలరంగడు కాంబో రిపీట్.. 'దివ్య దృష్టి'తో వస్తోన్న సునీల్, ఇషాచావ్లా

సునీల్, ఇషా చావ్లా కాంబోలో పూల రంగడు, మిస్టర్ పెళ్లి కొడుకు సినిమాలు వచ్చాయని తెలిసిందే. వీటిలో పూలరంగడు మంచి హిట్‌గా నిలువగా.. మిస్టర్ పెళ్లి కొడుకు ఆశించిన స్థాయిలో సక్సెస్ తెచ్చుకోలేకపోయింది. కాగా ఈ ఇద్దరు లాంగ్ గ్యాప్ తర్వాత మళ్లీ ఓ ప్రాజెక్టులో కలిసి నటిస్తున్నారు. సునీల్, ఇషాచావ్లా నటిస్తోన్న సినిమా దివ్య దృష్టి సస్పెన్స్ ఎలిమెంట్స్‌తో సాగే హార్రర్ థ్రిల్లర్‌గా ఉండబోతుందని టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్ హింట్ ఇచ్చేస్తుంది. అయితే దివ్య దృష్టి థియాట్రికల్ రిలీజ్ కాకుండా డైరెక్టుగా ఓటీటీలో విడుదల కానుంది. పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం సన్ నెక్స్‌లో డిసెంబర్ 19 నుంచి స్ట్రీమింగ్ కానుంది. సినిమాటోగ్రఫర్ కమ్ డైరెక్టర్ కబీర్ లాల్ ఈ చిత్రాన్ని డైరెక్ట్ చేస్తున్నాడు. కమల్ కామరాజు కీలక పాత్రలో నటిస్తున్నాడు. త్వరలోనే ప్రమోషన్స్ మొదలు పెట్టనున్నారు మేకర్స్.

# టాలీవుడ్ సస్పెన్స్ థ్రిల్లర్.. టీజర్ వచ్చేసింది..!



అది పినిశెట్టి, మడోన్నా సెబాస్టియన్ జంటగా నటించిన థ్రిల్లర్ మూవీ డ్రైవ్. ఈ మూవీకి జెనూస్ మొహమ్మద్ దర్శకత్వం వహించారు. ఈ చిత్రాన్ని భవ్య క్రియేషన్స్ బ్యానర్‌పై వి ఆనంద ప్రసాద్ నిర్మించారు. తాజాగా ఈ మూవీ టీజర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. ఇవాళ రిలీజైన టీజర్ చూస్తుంటే సస్పెన్స్ థ్రిల్లర్‌గా తెరకెక్కించినట్లు తెలుస్తోంది. టీజర్‌లో సీన్స్ చూస్తే ఫుల్ గ్రిప్పింగ్ అండ్ సర్వైవల్ థ్రిల్లర్‌ను తలపించేలా ఉన్నాయి. ఇప్పటికే షూటింగ్ పూర్తయిన ఈ సినిమా డిసెంబర్ 12న థియేటర్లలో సందడి చేయనుంది. ఈ సస్పెన్స్ థ్రిల్లర్‌లో రాజా చెంబోలు, కమల్ కామరాజు, అనీష్ యోహాన్ కురువిల్లా కీలక పాత్రల్లో నటించారు. ఈ మూవీకి ఓషో వెంకర్ సంగీతమందించారు.



# రూ. 400 కోట్ల సినిమా ఫ్లాప్.. ఆర్థికంగా చాలా నష్టపోయాం రకుల్ ప్రీత్ సింగ్

బాలీవుడ్ అగ్ర నటులు అక్షయ్ కుమార్, టైగర్ ష్రాఫ్ నటించిన భారీ బడ్జెట్ చిత్రం 'బడే మియా చోటే మియా' బాక్సాఫీస్ వద్ద ఘోర పరాజయం పాలైన విషయం తెలిసిందే. రకుల్ భర్త జాకీ భగ్నానీకి చెందిన పూజా ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్ సుమారు రూ. 400 కోట్ల బడ్జెట్‌తో ఈ సినిమాను నిర్మించింది. అయితే భారీ అంచనాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం కేవలం రూ.60 కోట్ల వసూళ్లను సాధించి అట్టర్‌ఫ్లాప్ అందుకోవడమే కాకుండా తమ కుటుంబానికి భారీ నష్టం వాటిల్లిందని రకుల్ ప్రీత్ సింగ్ తెలిపింది. బాలీవుడ్ మీడియాకు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో రకుల్ మాట్లాడుతూ.. పూజా ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లో వచ్చిన గత మూడు సినిమాలు ఆశించిన విజయం అందుకోలేదు. దీంతో ఈ విషయంలో మాకు చాలా ఆర్థిక నష్టం జరిగింది. అయితే ఇలాంటి ఇబ్బందులు ప్రతి నిర్మాతకూ వస్తాయి. అమితాబ్ బచ్చన్ గారికి కూడా ఒక సమయంలో జరిగింది. ఇది కేవలం ఒక దశ మాత్రమే. మేము తప్పకుండా మళ్ళీ పుంజుకుంటాం అని రకుల్ అన్నారు. అయితే ఈ ఆర్థిక నష్టాల వలన తమ నిర్మాణ సంస్థ 'పూజా ఎంటర్‌టైన్‌మెంట్స్' మూతపడిందనే వదంతులను ఆమె పూర్తిగా ఖండించారు. మీడియాలో పరిస్థితిని ఎక్కువగా చూపిస్తున్నారని, కంపెనీ సేవలు కొనసాగుతున్నాయని రకుల్ స్పష్టం చేశారు. అంతకుముందు జాకీ భగ్నానీ స్వయంగా ఈ సినిమా వైఫల్యం గురించి మాట్లాడుతూ, భారీ పెట్టుబడి కోసం తమ కుటుంబం ఆస్తులను కూడా తాకట్టు పెట్టాల్సి వచ్చిందని, పెట్టిన పెట్టుబడిలో కేవలం 50 శాతం కంటే తక్కువే తిరిగి వచ్చిందని వెల్లడించారు.




# భయపెట్టించే మరో హారర్.. గ్లింప్స్‌తోనే వణికించిన 'ఈషా'

తెలుగులో ప్రాపర్ హారర్ మూవీ వచ్చి చాలా రోజులవుతుంది. కామెడీ హారర్ చిత్రాలు తరచు వస్తున్నాయి కానీ.. పూర్తిగా భయపెట్టే చిత్రాలేవి రావట్లేదు. ఇప్పుడు ఆ లోటును తీర్చేందుకు 'ఈషా' వచ్చేస్తుంది. త్రిగుణ్, హెబ్బాపటేల్ కీలక పాత్రల్లో రూపొందిన హారర్ థ్రిల్లర్‌కి శ్రీనివాస్ మన్నె దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే షూటింగ్‌తో సహా అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం డిసెంబర్ 12న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ నేపథ్యంలో తాజాగా ఈ మూవీ గ్లింప్స్‌ని విడుదల చేశారు మేకర్స్. సరికొత్త థ్రిల్లింగ్ అంశాలతో ఈ సినిమాను తెరకెక్కించినట్లు గ్లింప్స్ చూస్తే అర్థమవుతుంది. ఒక నిమిషం రెండు సెకన్ల నిడివి గల ఈ గ్లింప్స్ చూస్తేనే వెన్నులో వణుకు పుడుతోంది. ఆత్మలు ఉన్నాయా లేదా అనే కాన్సెప్ట్‌తో ఈ సినిమా తెరకెక్కించినట్లు తెలుస్తోంది.

PUBLISHED AND OWNER BY LINGALA NARENDER Published at 10-1-1-/A, THRIMURTHY COLONY,PRIYADARSHINI PARK BESIDE,SAROOR NAGAR,RANGAREDDY District TELANGANA - 500035. Printed at SMILYSONLINE 6-7-48,VANASTHALIPURAM SHOPPING COMPLEX, RANGAREDDY District,TELANGANA - 500070. EDITOR LINGALA NARENDER RNI NO. : TGTEL/25/A0357 ,CELL : 9010880040